

PEOPLES DAIRY

# పీపుల్స్ డైరీ

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

RNI NO: TEL/TEL/2009/28544

సంపుటి : 15 సంచిక : 51 | Vol : 15 Issue : 51 | Editor : KONDAPARTHI KIRAN CELL:9493019044 | కరీంనగర్, మంగళవారం 24 జూన్ 2025 Karimnagar, Tuesday 24 June 2025 | TELANGANA & ANDHRA PRADESH | పేజీలు : 08 వెల రూ : 4-00 | Pages : 08 Price : 4-00



రిపోర్టర్లు కావలెను

రాష్ట్రవ్యాప్తంగా వినూత్న శైలిలో దూసుకెళ్తూ, సంచలనాలకు కేరాఫ్‌గా మారిన 'పీపుల్స్‌డైరీ' దినపత్రికలో పనిచేయుటకు

మండలాలు, నియోజవర్గాల వారీగా విలేకరులు కావలెను

తెలుగు భాషపై పట్టు ఉండి రాజకీయ, సామాజిక అంశాలపై రాయగల నేర్పు ఉన్న అభ్యర్థులు క్రింది నెంబర్లకు ఫోన్ చేయండి...

9493019044, 9618509859

పీపుల్స్ డైరీ


# ఎందుకింత ఆలస్యం..!




## సర్పంచ్ ఎన్నికలపై హైకోర్ట్ కీలక వ్యాఖ్యలు..

- ఎన్నిరోజుల్లో నిర్వహిస్తారో చెప్పండి
- ప్రభుత్వం, ఎన్నికల కమిషన్‌కు హైకోర్టు ప్రశ్న
- 60 రోజుల గడువు కోరిన ఈసీ
- తీర్పు రిజర్వ్ చేసిన న్యాయస్థానం

**పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ :** తెలంగాణ హైకోర్టు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై తీర్పును రిజర్వ్ చేసింది. ప్రభుత్వం, ఎన్నికల సంఘం, పిటిషనర్లు తమ వాదనలు వినిపించారు. ఫిబ్రవరిలో జరగాల్సిన ఎన్నికలు ఆలస్యమవ్వడంపై న్యాయస్థానం ప్రశ్నించింది. కుల గణన పూర్తి కాలేదని, మరింత సమయం కావాలని ప్రభుత్వం అడిగింది. ఎన్నికల సంఘం అరవై దినాల గడువు కోరింది. పిటిషనర్లు తక్షణ నిర్వహణ లేదా పాత సర్పంచ్‌ల కొనసాగింపును కోరారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి ముఖ్య ఆధారం అయిన స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కొనసాగుతున్న ఉత్కంఠకు త్వరలో తెరపడనుంది. ఈ కీలక అంశంపై తెలంగాణ హైకోర్టు సమగ్ర విచారణను చేపట్టి.. తుది తీర్పును రిజర్వులో ఉంచింది. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయ, పరిపాలనా వర్గాల్లో విస్తృతంగా చర్చనీయాంశంగా మారింది. గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు స్థానిక సంస్థల పాత్ర ప్రజలకు ప్రభుత్వ పథకాలను చేరువ చేయడంలో, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడంలో అత్యంత కీలకంగా ఉంటాయి.

గ్రామీణ, పట్టణ ప్రాంతాల పాలనా వ్యవహారాల్లో స్థానిక సంస్థల ప్రాముఖ్యత అనేది ఎంతో ఉంటుంది. అయితే.. తెలంగాణలో ఈ ఎన్నికల నిర్వహణ సుదీర్ఘకాలంగా వాయిదా పడుతూ వస్తోంది. దాదాపు ఆరు నెలల విరామం తర్వాత.. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణను కోరుతూ దాఖలైన (మిగతా 2లో...)



# విమానయాన రంగ చరిత్రలో సరికొత్త అధ్యాయం

- గాల్లోకి ఎగిరిన ప్రపంచంలోనే మొట్టమొదటి ఎలక్ట్రిక్ విమానం..
- టికెట్ ధర ఎంతో తెలుసా...?

పీపుల్స్‌డైరీ-వెబ్‌డెస్క్ : విమానయాన రంగ చరిత్రలోనే సరికొత్త అధ్యాయం లిఖించబడింది. ప్రపంచంలోనే మొట్టమొదటి ఎలక్ట్రిక్ విమానం గాల్లోకి ఎగిరింది. ఇందులో భాగంగానే నలుగురు ప్రయాణికులతో విజయవంతంగా ప్రయాణం చేసింది. ఈ ఎలక్ట్రిక్ విమానం పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే.. చాలా తక్కువ ధరకే ప్రయాణికులకు సేవలు అందించనుంది. ఇందులో మరో విశేషం ఏంటంటే కొంత దూరాన్ని ప్రయాణించేందుకు హెలికాప్టర్‌కు అయ్యే ఇంధనం ఖర్చు కంటే తక్కువలోనే ఈ ఎలక్ట్రిక్ విమానం ప్రయాణించింది. వివరాల్లోకి వెళ్తే... విమానంలో ప్రయాణించాలంటే చాలా ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. (మిగతా 2లో...)

# అలాంటివారి రేషన్‌కార్డులు రద్దు!

- 76,842 కార్డులు గోవిందా...
- రాష్ట్ర పౌరఫరాల శాఖ కీలక నిర్ణయం
- ఇప్పటికే వారి వివరాలు సేకరించిన అధికార యంత్రాంగం



పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : తెలంగాణ సర్కారు ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అర్హులకు రేషన్ కార్డులు అందిస్తున్న సంగతి తెలిసిందే. రేషన్ కార్డుల ద్వారా చాలా పథకాలు రాష్ట్రంలో అమలు అవుతున్నాయి. కానీ గత కొంతకాలంగా వేలాది మంది ప్రజలు రేషన్ కార్డులు ఉన్నా.. వాటిని వినియోగించుకుని రేషన్ తీసుకోవడం లేదు. అలాంటి వారిపై రాష్ట్ర పౌరఫరాల శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. వరుసగా 6 నెలల పాటు రేషన్ తీసుకోని (మిగతా 2లో...)



# రైల్వేలో ప్రమాదాల నివారణకు ఏఐ

- ప్రయోగాత్మకంగా వందేభారత్ రైళ్లలో అమలుకు యోచన
- ఏఐ ఆధారిత భద్రతా వ్యవస్థ కవచ్‌కు సన్నాహాలు
- ఇది సక్సెస్ అయితే ప్రపంచానికి మార్గదర్శనం అయ్యే ఛాన్స్

2లో

# కాంట్రాక్టర్ నుంచి లంచం డిమాండ్..

## ఏసీబీకి చిక్కిన జీహెచ్‌ఎంసీ ఏఈ..



పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని అరికట్టేందుకు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఎన్ని దాడులు చేస్తున్నా.. కొందరు ఉద్యోగుల తీరులో మాత్రం మార్పు రావడం లేదు. ఉద్యోగం ప్రమాదంలో పడుతుందని తెలిసినా.. నైతిక విలువలను విస్మరించి లంచాలకు పాల్పడుతూనే ఉన్నారు. తాజాగా.. హైదరాబాద్‌లోని అంబర్‌పేట్ జీహెచ్‌ఎంసీ (గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్) కార్యాలయంలో జరిగిన ఒక సంఘటన దీనిని మరోసారి రుజువు చేసింది. ఒక ప్రభుత్వ అధికారిణి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడింది. దీనికి సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. (మిగతా 2లో...)


# అంజద్ @ 1800

అక్రమ రిజిస్ట్రేషన్లలో ఆ సబ్‌రిజిస్ట్రార్ రికార్డ్ నమోదు?

కనీవినీ ఎరగని రీతిలో సైడ్‌ట్రాక్ పనులు...

- సుమారు 1800లకు పైగా అక్రమ డాక్యుమెంటేషన్లు...?
- ఎంత సంపాదించాడో ఊహించగలరా...?
- అడ్డూఅదుపు లేకుండా చీకటి వ్యవహారాలు
- కబ్జాదారుల చేతుల్లో కోట్ల రూపాయల భూమిని పెట్టిన జాదూ
- ఎంతోమంది అమాయకులకు అన్యాయం...
- ఉన్నతాధికారులు సైతం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో?

2లో కొనసాగుతున్న 'పీపుల్స్‌డైరీ' నిఘాటీం విచారణ



# డీఐజీ మేడం మాపై ఎందుకీ పగ



## కాసుల కోసం సబ్‌రిజిస్ట్రార్ బరితెగింపు!

| హాసన్‌పర్తి మండలంలో అక్రమ రిజిస్ట్రేషన్... నిర్మాణం | గత సబ్ రిజిస్ట్రార్ చేసిన పొరపాటుతో కోట్ల నష్టం | ఆర్ఐ, ఎమ్మార్వో కుమ్మక్కై సరైన పత్రాలు లేకున్నా రిజిస్ట్రేషన్లు |
|---|---|---|

- కోర్టు కేసులో ఉన్న భూమిని పలుమార్లు రిజిస్ట్రేషన్ ఘనులు
- అధికారులు చేసిన అక్రమాలకు బాధితులు బలి
- చెప్పులరిగేలా తిరిగినా న్యాయం జరగలేదని ఆవేదన
- ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదని ఆగ్రహం
- జోన్ మారినందుకు చర్యలు తీసుకోలేదన్న ఉన్నతాధికారులు
- బదిలీ చేసిన అధికారులు... విధులకు హాజరుకాని సబ్ రిజిస్ట్రార్



**పీపుల్స్‌డైరీ ప్రతినిధి వరంగల్ :** హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలంలో వంగపహడ్ శివారులో గత 40 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసిన భూమిని అధికారులు అక్రమార్కులతో చేతులు కలిపి పేర్లు మార్పిడి చేసి తప్పుడు రిజిస్ట్రేషన్లు చేశారని, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ లాభం లేకుండా పోయిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేసాడు. గత కొన్ని నెలల క్రితం కోర్టు కేసులో ఉన్న స్థలాన్ని అక్రమంగా తప్పుడు రిజిస్ట్రేషన్ చేసి అమ్మకాలు జరిపారు కబ్జాదారులు. ప్రస్తుతం ఆ స్థలంలో నిర్మాణాలు చేపట్టి తిరిగి మళ్లీ అమ్మకానికి పూనుకున్నారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేసాడు. ఇంతటి ఘాతుకానికి పూనుకున్న అధికారులపై సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ బదిలీ (మిగతా 2లో...)



పీపుల్స్‌డైరీ
కరీంనగర్
మంగళవారం, 24 జూన్ 2025
సంపుటి : 15, సంచిక : 51


# డి ఐ జి మేడం మాపై ఎందుకీ పగ?






(మొదటి పేజీ తరువాయి)

చేశారు తప్ప చర్యలు తీసుకోకపోవటం పై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. జిల్లా రిజిస్టార్ కార్యాలయంలో గతంలో సబ్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వర్తించిన అంజద్ చేసిన తప్పుడు పత్రాలకు బాధితులు ఇప్పటికీ అధికారుల చుట్టూ, కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ఇక వివరాల్లోకి వెళితే వంగపహాడ్ గ్రామంలో సర్వే నంబర్ 639/ఏ, 639/బి రెండింటిలో దాదాపు 18 గుంటల భూమిని గత సబ్ రిజిస్ట్రార్ అంజాద్ అక్రమార్కులతో కలిసి ఎటువంటి ఆధారాలు లేకుండానే తప్పుడు పత్రాలు సృష్టించారు. నాలా కన్వర్షన్ లీగలేయర్, కుటుంబ సభ్యుల వివరాలు... ఎటువంటి ఆధారాలు లేకుండానే రిజిస్ట్రేషన్ చేసినట్టు బాధితుడు వాపోయారు. తప్పుడు రిజిస్ట్రేషన్ చేయిస్తున్నారని ఉన్నతాధికారులకు ముందస్తుగా సమాచారం ఇచ్చినప్పటికీ, కోర్టు కేసులో సైతం ఉందని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. గత 40 సంవత్సరాలుగా పంట పొలాల్లో వ్యవసాయం చేస్తూ భూ పన్ను కడుతున్నప్పటికీ అక్రమ రిజిస్ట్రేషన్‌లు చేస్తున్న అధికారులతో సామాన్య కుటుంబాలకు అన్యాయం జరుగుతుందని ఉన్నతాధికారులకు మొర పెట్టుకున్నా లాభం లేకుండా పోయిందని, అక్రమ రిజిస్ట్రేషన్ చేయించి ఆ నియోజకవర్గ ప్రజా ప్రతినిధుల అనుచరులమంటూ భయభ్రాంతులకు గురిచేస్తున్న వారిపై సైతం ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవటంపై, వీరి వెనక ఎవరున్నారో... ఈ తతంగం మొత్తం కూడా నడిపిస్తున్న రాజకీయ నాయకులెవరనేది బహిర్గతం కావాల్సి ఉంది. జిల్లా పరిధిలో సబ్ రిజిస్ట్రార్, మండల పరిధిలో తహసీల్దార్, ఇతర సిబ్బంది సైతం రాజకీయ నాయకులతో కుమ్మక్కై వారు చెప్పిందే వేదం అన్నట్టు వ్యవహరిస్తున్నారని... ఇలాంటి వారి పై వెంటనే చర్యలు తీసుకుని బాధితులకు తగు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు. ఏకంగా కోటి రూపాయల పైచిలుకు భూమిని అక్రమంగా తప్పుడు రిజిస్ట్రేషన్ చేసి మరలా అమ్మకాలు జరిపి ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని బాధితుడు ధ్వజమెత్తాడు.






### చర్యలు తీసుకోవాలని ఐజీ ఆదేశాలు... చోద్యం చూస్తున్న డీఐజీ

హసన్ పర్తి మండలం వంగపహడ్ గ్రామ శివారు సర్వే నంబర్ 639/ఏ, 639/బి లో గల 18 గుంటల భూమి కోర్టు కేసులో ఉన్నప్పటికీ కబ్జా దారుల చేతుల్లో పెట్టి ఎటువంటి సరైన పత్రాలు లేనప్పటికీ రిజిస్ట్రేషన్ చేశారని ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ ఐజీకి బాధితులు ఫిర్యాదు చేశారు. సంబంధిత అధికారి చేసిన రిజిస్ట్రేషన్‌పై పూర్తి వివరాలు సేకరించిన ఉన్నతాధికారులు అప్పటి సబ్ రిజిస్ట్రార్ అంజద్‌పై చర్యలు తీసుకోవాలని పైస్థాయి అధికారులకు ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ తప్పుడు పనులు చేసిన వారికే మా మద్దతు అంటూ జాలి చూయించి బదిలీ చేశారు తప్ప తనపై చర్యలు తీసుకోకపోవటం విడ్డూరంగా ఉంది. ఈ విషయంలో తిరిగి ఐజీ ని కలవటానికి బాధితుడు సిద్దంగా ఉన్నారు. బాధితుడు ఉన్నతాధికారిని కలిస్తే ఎటువంటి చర్యలు ఉంటాయో వేచి చూడాలి. ఇక ఇదిలా ఉంటే, అక్రమాలకు పాల్పడుతున్న ఈ సబ్‌రిజిస్ట్రార్ బదిలీ అయినప్పటి నుంచి విధులకు హాజరు కాకుండానే ఇంటివద్ద నుంచే పనులు చక్కబెడుతుండడం కొసమెరుపు.

# అంజద్ @ 1800

- అక్రమ రిజిస్ట్రేషన్లలో ఆ సబ్‌రిజిస్ట్రార్ రికార్డ్ నమోదు?
- కనీవినీ ఎరగని రీతిలో సైడ్‌ట్రాక్ పనులు...
- సుమారు 1800లకు పైగా అక్రమ డాక్యుమెంటేషన్లు...?
- ఎంత సంపాదించాడో ఊహించగలరా...?
- అడ్డూఅదుపు లేకుండా చీకటి వ్యవహారాలు
- కబ్జాదారుల చేతుల్లో కోట్ల రూపాయల భూమిని పెట్టిన జాదూ
- ఎంతోమంది అమాయకులకు అన్యాయం...
- ఉన్నతాధికారులు సైతం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో?


పీపుల్స్ డైరీ ప్రతినిధి వరంగల్

వేలాది తప్పుడు రిజిస్ట్రేషన్లు... కోట్ల రూపాయల అక్రమ సంపాదన.. అమాయకుల భూములను కొల్లగొట్టి కబ్జా కోరులకు రిజిస్ట్రేషన్లు చేసిన ఘనా పాటి అతడు. కోర్టు కేసులో ఉన్నా సైతం న్యాయ స్థానాన్ని ధిక్కరించి మరీ తప్పుడు డాక్యుమెంట్ పుట్టించే ఘనత ఆయనది. దాదాపు వేల సంఖ్యలో ఎటువంటి సరైన ఆధారాలు లేకుండా తప్పుడు రిజిస్ట్రేషన్ చేసిన ఘనత ఆయనకే చెందుతుంది. ఆయనే గతంలో హన్మకొండ.. జనగామ సబ్ రిజి స్టార్‌గా విధులు నిర్వర్తించిన మహమ్మద్ అంజాద్. ప్రస్తుతం ఆయనను బదిలీ చేసినప్పటికీ విధులకు హాజరు కాకుండానే పనులు చక్కబెడుతు న్నాడని తెలిసింది. ఇంత పెద్దఎత్తున డాక్యుమెంట్ లు పుట్టిం చిన అధికారి అంజాదు ఎలా తప్పుడు పత్రాలు సృష్టించాడు? ఎన్ని కోట్లు అక్రమంగా వెనుకేసు కున్నాడు? ఆయనకు అండ దండలెవరు అనే విషయాలపై 'పీపుల్స్‌డైరీ' విచారణ కొనసాగుతోంది.

**కొనసాగుతున్న 'పీపుల్స్‌డైరీ' నిఘాటీం విచారణ**

# ఎందుకింత ఆలస్యం?

(మొదటి పేజీ తరువాయి)



పిటిషన్లపై హైకోర్టు నేడు విచారణ చేపట్టింది. గత ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ.. అవి ఎందుకు జరగలేదని న్యాయస్థానం ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించింది. దీనికి బదులుగా.. రాష్ట్రంలో కుల గణన సర్వే ఇంకా పూర్తి కాలేదని.. దీనివల్ల రిజర్వేషన్ల ప్రక్రియలో జాప్యం జరుగుతుందని, కావునా ఎన్నికల నిర్వహణకు మరింత సమయం అవసరమని రాష్ట్ర ప్రభుత్వం కోర్టుకు విన్నవించుకుంది. ప్రజాస్వామ్య ప్రక్రియలో రిజర్వేషన్లు అత్యంత ముఖ్యమైనవని, అవి పూర్తి కాకుండా ఎన్నికలు నిర్వహించడం రాజ్యాంగబద్ధం కాదని ప్రభుత్వం తన వాదనను వినిపించింది. ఎన్ని రోజుల్లో ఎలక్షన్స్ నిర్వహిస్తారో చెప్పాలని హైకోర్టు ప్రశ్నించగా.. రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయడానికి కనీసం 60 రోజుల సమయం కావాలని కోర్టును కోరింది. మరోవైపు.. పిటిషనర్లు సైతం కోర్టు ఎదుట తమ వాదనలను బలంగా వినిపించారు. స్థానిక సంస్థల ప్రస్తుత పాలకవర్గాల పదవీకాలం ముగిసిన ఆరు నెలల్లోపే ఎన్నికలు పూర్తి చేయాలనే నిబంధనను ప్రభుత్వం పాటించలేదని వారు హైకోర్టు దృష్టికి తెచ్చారు. ఎన్నికలు వెంటనే నిర్వహించాలని, లేదా పాత సర్పంచ్‌లనే తాత్కాలికంగా కొనసాగించాలని వారు విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థలు లేకపోవడం వల్ల నిధుల వినియోగం, అభివృద్ధి పనులకు తీవ్ర ఆటంకం కలుగుతోందని పిటిషనర్లు వాదించారు. ఇరు పక్షాల వాదనలను విన్న ఉన్నత న్యాయస్థానం, స్థానిక సంస్థల ఎన్నికలపై తన తీర్పును రిజర్వు చేసింది. ఎన్నికల జాప్యం వల్ల గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు/కార్పొరేషన్లలో ప్రజాప్రతినిధులు లేకపోవడంతో.. ప్రభుత్వ నిధుల వినియోగం, కొత్త పథకాల అమలు, స్థానిక సమస్యల పరిష్కారం మందగిస్తుంది. ఇది గ్రామీణ, పట్టణ ప్రజల జీవన నాణ్యతపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. హైకోర్టు తీర్పు ఎప్పుడు వస్తుందనేది, దాని ప్రభావం రాష్ట్ర రాజకీయాలపై, ప్రజాస్వామ్య వికేంద్రీకరణపై ఎలా ఉంటుందనేది ఇప్పుడు సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ తీర్పు స్థానిక సంస్థల భవిష్యత్తును, వాటి ద్వారా ప్రజలకు లభించే సేవలను ఎలా ప్రభావితం చేస్తుందో వేచి చూడాలి.

# విమానయాన రంగ చరిత్రలో సరికొత్త అధ్యాయం



(మొదటి పేజీ తరువాయి)

ఆ టికెట్ ధరలు చూస్తేనే కళ్లు గిర్రున తిరిగిపోతాయి. విమానం ఎక్కడం అనేది సామాన్యులకు ఎప్పటికీ ఒక కల. ఎప్పటికైనా విమానం ఎక్కాలనే కోరికతో చాలా మంది ఎదురుచూస్తూ ఉంటారు. అప్పుడప్పుడూ ఎయిర్‌లైన్ సంస్థలు ఆఫర్లు ప్రకటించి.. తక్కువ ధరకే విమాన టికెట్ అందిస్తే.. కొందరు కొనుగోలు చేసి.. విమానం ఎక్కి ఆకాశంలో విహరిస్తూ ఉంటారు. కానీ చాలా మంది మాత్రం తాము కూడా విమాన ప్రయాణం చేయాలనే వేచి చూస్తారు. ఇక విమాన టికెట్ల ధరలు అంత ఎక్కువగా ఉండటానికి కారణం.. దాని ఇంధనం, మెయింటెనెన్స్‌కు భారీగా ఖర్చు కావడమే. ఇక ప్రస్తుతం వాహనాల రంగంలో ఎలక్ట్రిక్ వాహనాల హవా నడుస్తోంది. స్కూటీ, బైక్ దగ్గరి నుంచి.. ట్రక్కులు, బస్సులు, రైళ్ల వరకు అన్ని వాహనాలు రోజురోజుకూ ఎలక్ట్రిక్ వెహికల్స్‌గా మారుతున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా ప్రపంచంలోనే తొలి ఎలక్ట్రిక్ విమానం అందుబాటులోకి వచ్చి.. ఎయిర్‌లైన్ చరిత్రలోనే సరికొత్త ట్రెండ్‌కు తెరలేపింది.

బీటా టెక్నాలజీస్ సంస్థకు చెందిన అలియా సీఎక్స్ 300 అనే ఎలక్ట్రిక్ విమానం.. నలుగురు ప్రయాణికులతో కలిసి విజయవంతంగా తన తొలి విమానయానాన్ని పూర్తి చేసింది. ఈ నెల మొదట్లో ఈ అలియా సీఎక్స్ 300 విమానం అమెరికాలోని ఈస్ట్ హాంపటన్ నుంచి జాన్ ఎఫ్ కెన్నెడీ ఎయిర్‌పోర్టుకు ప్రయాణికులతో ప్రయాణించింది. ఈ విమానం కేవలం 30 నిమిషాల్లో 70 నాటికల్ మైళ్లు అంటే సుమారు 130 కిలోమీటర్లు దూరాన్ని కవర్ చేసిందని అమెరికాకు చెందిన ఫోక్స్ న్యూస్ వెల్లడించింది.

### తక్కువ ఖర్చు, ఎక్కువ సౌకర్యం

అయితే ఈ అలియా సీఎక్స్ 300 విమానం ఎగరడానికి అయిన ఖర్చు కేవలం 8 డాలర్లు అంటే రూ.694 మాత్రమే. అయితే అంతే దూరం ప్రయాణించడానికి ఒక హెలికాప్టర్‌కు ఇంధనం ఖర్చే 160 డాలర్లు అంటే సుమారు రూ.13,885 అవుతుందని అంచనా. పైగా ఈ ఎలక్ట్రిక్ విమానంలో పెద్దగా శబ్దం చేసే ఇంజిన్లు, ప్రొపెల్లర్లు లేకపోవడంతో.. నలుగురు ప్రయాణికులు ప్రయాణం పొడవునా స్పష్టంగా మాట్లాడుకోగలిగారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఇది పూర్తిగా 100 శాతం ఎలక్ట్రిక్ విమానమని.. ప్రయాణికులతో కలిసి ఈస్ట్ హాంపటన్ నుంచి జాన్ ఎఫ్ కెన్నడీకి ప్రయాణించిందని.. బీటా టెక్నాలజీస్ ఫౌండర్, సీఈఓ కైల్ క్లార్క్ వెల్లడించారు.

# కాంట్రాక్టర్ నుంచి లంచం డిమాండ్

(మొదటి పేజీ తరువాయి)

అంబర్‌పేట్ జీహెచ్‌ఎంసీలో అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ)గా మనీషా పనిచేస్తోంది. ఒక కాంట్రాక్టర్ తన బిల్లుల మంజూరు కోసం మనీషాను సంప్రదించాడు. ఆ బిల్లులను మంజూరు చేయడానికి మనీషా లంచం డిమాండ్ చేసింది. ఇప్పటికే కాంట్రాక్టర్ ఆమెకు రూ.5,000 చెల్లించాడు. ఒప్పందం ప్రకారం.. అదనంగా మరో రూ.15,000 ఇవ్వాలని మనీషా డిమాండ్ చేయడంతో.. బాధితుడైన కాంట్రాక్టర్ ఈ విషయాన్ని ఏసీబీ అధికారుల దృష్టికి తీసుకువెళ్ళాడు.

ఏసీబీ అధికారులు బాధితుని ఫిర్యాదును స్వీకరించిన వెంటనే ప్రణాళిక రూపొందించారు. అనుకున్న విధంగానే.. జీహెచ్‌ఎంసీ కార్యాలయంపై నిఘా ఉంచి, లంచం తీసుకుంటున్న సమయంలోనే మనీషాను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆమె లంచం తీసుకుంటున్న దృశ్యాలు, ఆడియో ఆధారాలు ఏసీబీకి లభించాయి. అనంతరం.. మనీషాపై కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. తెలంగాణలో ఏసీబీ అధికారులు అవినీతి నిర్మూలనకు నిరంతరం కృషి చేస్తున్నారు. ప్రజలు కూడా ఏ ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేసినా వెనుకాడకుండా ఫిర్యాదు చేయాలని ఏసీబీ అధికారులు కోరుతున్నారు. ఇందుకు టోల్ ఫ్రీ నంబర్ 1064, వాట్సాప్, ఇతర సోషల్ మీడియాలు కూడా అందుబాటులో ఉన్నాయి. ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఏసీబీ హామీ ఇస్తుంది. అవినీతి అనేది సమాజ అభివృద్ధికి పెద్ద అవరోధం. ఇది ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను ప్రజలకు దూరం చేయడమే కాకుండా.. పారదర్శకతను దెబ్బతీస్తుంది. ఏఈ మనీషా అరెస్ట్, ప్రభుత్వ ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని.. నైతిక విలువలకు కట్టుబడి ఉండాలని ఒక హెచ్చరికగా నిలుస్తుంది. తెలంగాణ ప్రభుత్వం అవినీతిరహిత పాలనను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్న నేపథ్యంలో.. ఇలాంటి కేసుల్లో కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజల్లో విశ్వాసం పెరుగుతుంది. ఈ ఘటనపై మరింత లోతైన దర్యాప్తు జరిపి, అవినీతికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇది ప్రభుత్వ కార్యాలయాల్లో జవాబుదారీతనాన్ని పెంపొందిస్తుంది.

# రైల్వేలో ప్రమాదాల నివారణకు ఏఐ

- ప్రయోగాత్మకంగా వందేభారత్ రైళ్లలో అమలుకు యోచన
- ఏఐ ఆధారిత భద్రతా వ్యవస్థ కవచ్‌కు సన్నాహాలు
- ఇది సక్సెస్ అయితే ప్రపంచానికి మార్గదర్శనం అయ్యే ఛాన్స్

పీపుల్స్‌డైరీ–న్యూఢిల్లీ : భారతదేశంలో రైల్వే ప్రగతి పథంలో అడుగులు వేస్తోంది. ప్రస్తుతం వందే భారత్ వంటి ఎక్స్‌ప్రెస్ రైలును తీసుకువచ్చిన భారతీయ రైల్వే భద్రతను మెరుగుపరచడానికి వందే భారత్ రైళ్లలో ఏఐ సాంకేతికతను ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. ఏ ఐ సాంకేతికతతో ప్రమాదాలను తగ్గించడమే కాకుండా ప్రయాణికుల అనుభవాన్ని మెరుగుపరచడానికి కూడా రైల్వే లక్ష్యంగా చేసుకుని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ని వినియోగించే పనిలో ఉంది. ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా రైలు కార్యకలాపాలను పర్యవేక్షించడం తో పాటు, రైలు ప్రమాదాలు సంభవించకుండా ముందు వచ్చే సంభావ్య సమస్యలను అంచనా వేయడానికి కూడా రైల్వే ప్రయత్నాలు సాగిస్తోంది. రైల్ కవచ్ అనేది ఏఐ ఆధారిత గుర్తింపు, ఆటోమేటెడ్ హెచ్చరికలతో, రైలు నియంత్రణ చర్యలను సూచిస్తుంది. రైల్వే ట్రాక్‌లపై జంతు ప్రమాదాలను నివారించడానికి రూపొందించబడిన ఒక స్మార్ట్ రైల్వే భద్రతా వ్యవస్థ కవచ్.

### ప్రమాదాల నివారణకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్

ఈ వ్యవస్థ రైలు ప్రయాణ సమయంలో ముందు వచ్చే ప్రమాదాలను వేగంగా పసిగట్టి రైల్వే అధికారులను హెచ్చరిస్తుంది. ఒక జంతువు ట్రాక్‌పై ఉంటే రైళ్ల వేగాన్ని తగ్గిస్తుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా రైల్వే వ్యవస్థ యొక్క వేగం మరియు ట్రాక్ పరిస్థితులను పర్యవేక్షించటానికి వీలు కలుగుతుంది. అంతేకాదు అసాధార ణమైన పరిస్థితులను గురించి ఆపరేటర్లను హెచ్చరిస్తుంది. అవసరమైనప్పుడు జోక్యం చేసుకుని ప్రమాదాలను నివారించడానికి దోహదం చేస్తుంది.

ఏఐ సాంకేతికత రియల్–టైమ్ డేటా విశ్లేషణను అందిస్తుంది, ఇది త్వరగా సమాచారం ఆధారంగా నిర్ణయాలు తీసుకోవడంలో సహాయపడుతుంది. ఇది అంచనా నిర్వహణలో కూడా సహాయ పడుతుంది. డౌన్‌టైమ్‌ను తగ్గిస్తుంది . సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఆర్టిఫిషి యల్ ఇంటెలిజెన్స్ ద్వారా ప్రయాణికులు మరింత భద్రతతో కూడిన మరియు నమ్మకమైన ప్రయాణ అనుభవాన్ని పొందవచ్చు. వందే భారత్ రైళ్లలో ఏఐని విజయవంతంగా అమలు చేయగలిగితే ప్రపంచవ్యాప్తంగా ఇతర రైల్వే వ్యవస్థలకు ఒక ఉదాహరణగా నిలిచే అవకాశం ఉంది. భారతీయ రైల్వేలు తమ నెట్‌వర్క్ అంతటా ఈ సాంకేతికతను విస్తరించాలని యోచిస్తున్నాయి. భద్రతతో కూడిన మరియు మరింత సమర్థవంతమైన రైల్వే వ్యవస్థ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగపడుతుందనే భావన ప్రస్తుతం వ్యక్తం అవుతుంది.






# అలాంటివారి రేషన్‌కార్డులు రద్దు?

(మొదటి పేజీ తరువాయి)

వారి కార్డులను రద్దు చేసేందుకు పౌరసరఫరాల శాఖ నిర్ణయించింది. అన్ని మండలాల నుంచి అధికారులు ఇప్పటికే సమాచారాన్ని సేకరించారు. గత ఆరు నెలల్లో రేషన్ తీసుకోని వారి వివరాలను అధికార యంత్రాంగం పరిశీలించింది. ఇందులో ఒక్కసారి కూడా రేషన్ తీసుకోని 76,842 రేషన్ కార్డులు ఉన్నట్లు తేలింది. దీంతో ఈ మొత్తం కార్డులను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ సర్కారు నిర్ణయించింది. ఈ వివరాలను పౌరసరఫరాల శాఖ అన్ని జిల్లాల కలెక్టర్లకు పంపించడంతో పాటు.. కొద్ది రోజుల్లోనే వారిని రేషన్ లబ్ధిదారుల జాబితా నుంచి తొలగించనున్నట్లు తెలిపింది. కలెక్టర్ల నుంచి వచ్చిన నివేదిక ఆధారంగా 76,842 రేషన్ కార్డుల్లో ఉన్నా అనర్హులను గుర్తించి త్వరలోనే వారి కార్డులను రద్దు చేయనున్నట్లు పౌరసరఫరాల శాఖ తెలిపింది. కనీసం 6 నెలలుగా రేషన్ తీసుకోని వారి జాబితాను కేంద్ర సర్కారు ఇటీవలే రాష్ట్రానికి పంపింది. ఈ క్రమంలోనే పౌరసరఫరాల శాఖ ఆ జాబితాను అన్ని జిల్లాల కలెక్టర్లకు పంపించి క్షేత్రస్థాయిలో విచారణ చేయించింది. ఈ విచారణలో 76,842 రేషన్ కార్డులను అనర్హమైనవిగా తేల్చారు. కొందరు లబ్ధికారులు మరణించినా వివరాలు అప్డేట్ కాలేదు. మరికొద్ది మంది ఆధారాలు వివరాలు తప్పుగా ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. మరికొందరు ఈ–కేవైసీ పూర్తి చేయలేదు. త్వరలోనే అనర్హుల రేషన్ కార్డులు తొలగిపోనున్నట్లు తెలిసింది. రద్దయ్యే రేషన్ కార్డులపు అధికంగా హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ, మేడ్చల్ జిల్లాల్లో ఉన్నారని కేంద్ర సర్కారు పంపిన జాబితా ఆధారంగా తెలిసింది. రాష్ట్రంలో మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 91.83 లక్షలకు చేరింది. తెలంగాణ ప్రభుత్వం కొత్తగా 2 లక్షల రేషన్ కార్డులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

# గాంధీభవన్‌లో గొర్రెలతో ఆందోళన

### మంత్రివర్గంలో చోటు కల్పించాలని గొల్లకురుమల నిరసన

పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : రాష్ట్ర మంత్రివర్గంలో తమకు చోటు కల్పించాలని డిమాండ్ చేస్తూ గొల్ల కుర్మల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. నిరసనకారులు తమ వెంట గొర్రెలను తీసుకొచ్చి గాంధీ భవన్ లోపలికి వెళ్లే ప్రయత్నం చేయడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గొర్రెలతో సహా లోపలికి వెళ్లే ప్రయత్నం చేసిన ఆందోళనకారులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు, నిరసనకారులకు మధ్య కొద్దిసేపు తోపులాట జరిగింది. మంత్రివర్గంలో గొల్ల కుర్మలకు తక్షణమే చోటు కల్పించాలని, తమ వర్గానికి రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలని సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. తమ డిమాండ్లు నెరవేరకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# నీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోండి!

## గ్రేటర్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ - కేయూసి, దేశాయిపేట ఫిల్టర్ బెడ్లలో ఆకస్మిక తనిఖీ...



**మట్టెవాడ, జూన్ 23 (పీపుల్స్ డైరీ):** నీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగర పరిధిలోని కాకతీయ యూనివర్సిటీ (కేయుసి) ఫిల్టర్ బెడ్ తో పాటు దేశాయిపేట ప్రాంతంలోని ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ ను కమిషనర్ క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా సందర్శించి నీటి సరఫరా తీరును అధికారులను అడిగి తెలుసుకుని సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఫిల్టర్ బెడ్ లో నీటి లభ్యత, నీటి నాణ్యత నిర్ధారణ పరీక్షల తీరు తదితర అంశాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కోర్ సిటీతో పాటు విలీన గ్రామాలకు నీరు సరఫరా అయ్యే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా కమిషనర్ సూచనలు చేస్తూ నీటి సరఫరాలో ఏమైనా లీకేజీలు ఏర్పడితే వెంటనే మరమ్మ తులు చేపట్టి నీటి సరఫరాలో ఆటంకం లేకుండా చూడాలని, వర్షాకాలం నేపథ్యంలో నీరు కలుషితం కాకుండా ప్రత్యేక దృష్టి సాధించాలని అధికారులకు సూచించారు. కేయూసి ఫిల్టర్ బెడ్ సందర్శన క్రమంలో ఇట్టి ఆవరణలో గల రీసైక్లింగ్ హబ్ (సెంట్రల్ హబ్)ను కమిషనర్ సంద ర్శించి నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ అధికారులకు తగు సూచనలు చేస్తూ నగర వ్యాప్తంగా ఉన్న 21 డిఆర్.సిసిల నుండి పొడి చెత్తలో గల వివిధ రకాల ప్లాస్టిక్ ఉత్పత్తులను వేరు చేసి ఎప్పటికపుడు ప్లాస్టిక్ వ్యర్థాలను కంపెనీలకు పంపిస్తూ సెంట్రల్ హబ్ ను మరింత బలోపేతం చేయాలని, అదనంగా మరో రెండు యంత్రాలను ఏర్పాటు చేసుకొని ఎప్పటికప్పుడు ప్లాస్టిక్ వ్యర్థాలను ప్యాకింగ్ చేసి కంపెనీలకు ఎగుమతి చేయాలని అన్నారు. ఐఈసి కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాల ను వివరిస్తూ 18 రకాల వివిధ ప్లాస్టిక్ ఉత్పత్తులను ఒక దారంకు కట్టి ప్రదర్శిస్తూ అన్ని పాఠశాలల్లో విద్యార్థుల కు అవగాహన కల్పించాలని సూచించిన కమిషనర్ ఇన్ వార్డు, ఔట్ వార్డుకు సంబంధించిన రికార్డ్స్ తో పాటు వేవింగ్ మిషన్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఈఈలు శ్రీనివాస్, రవికుమార్డ్ డిఈలు రాజ్ కుమార్ కార్తీక్ రెడ్డి, ఏఈలు హరికుమార్, సరిత, శానిటరీ సూపర్ వైజర్ నరేందర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు భాషానాయక్, అనిల్, వావ్ ప్రతినిధి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## పిడిసిల్ల రేషన్ షాపు తాత్కాలికంగా రద్దు..

**మొగుళ్లపల్లి, జూన్ 23 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని పిడిసిల్ల గ్రామంలో శుక్రవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్ పిడిసిల్ల గ్రామంలోని వంగ ధనలక్ష్మి రేషన్ షాపులో అధికారులు తనిఖీలు నిర్వహించారు. రేషన్ షాపు డీలర్ ప్రజలకు అందవలసిన సన్నబియ్యాన్ని ప్రజలకు రావాల్సిన వాటికంటే రెండు కిలోలు తగ్గించి సన్న బియ్యం పంపిణీ చేసినట్లు గ్రామస్తులు ఫిర్యాదు చేయగా ప్రజలకు తక్కువ బియ్యం పంపిణీ చేసినందుకుగాను డీలర్ వంగ ధనలక్ష్మి సంజాయిషి ఇవ్వాలని జిల్లా అధికారులు నోటీసులు జారీ చేసినట్లు, అధికారుల ఆదేశాల మేరకు మొగుళ్ళపల్లి రెవెన్యూ అధికారులు వంగ ధనలక్ష్మి రేషన్ షాపును తాత్కాలికంగా నిలిపివేసి ఇంకొకరికి ఇన్చార్జి బాధ్యతలు అప్పగించనున్నట్లు మొగుళ్లపల్లి తాసిల్దార్ జాలి సునీత ఆర్ఐ శివరామకృష్ణ తెలిపారు.

## నిరుపేద దివ్యాంగుడి షాపు ప్రారంభం



**మట్టెవాడ, జూన్ 23 (పీపుల్స్ డైరీ):** వరంగల్ నగరంలోని సాకరాశి కుంట 33వ డివిజన్లో అంకం సంపత్ అనే నిరుపేద దివ్యాంగుడు జీవనోపాధి లేక కుటుంబ పోషణకు చాలా ఇబ్బందులు పడుతుండటంతో జిల్లా దివ్యాంగుల సంఘం సహకారంతో జీవనోపాధి కోసం షాపును నడుపుకొనుటకు ఒక డబ్బాను ఇప్పించారు. దీనిలో ఏర్పాటు చేసుకున్న పంపుచార్ షాపును సోమవారం స్థానిక కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ - సుధాకర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ఈ షాపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ సంఘ ప్రతినిధులు ఎండి.అజీమ్, బండి చక్రపాణి, గై సతీష్, బత్తిని రాజు, నీలం రాజు, జవాన్, డివిజన్ కాంగ్రెస్ నాయకులు శివకృష్ణ, కత్తెరశాల శ్రీధర్, హుస్సేన్, బైరి ప్రతాప్, రాముల బిక్షపతి, బొమ్మగాని శ్రీనివాస్, రామగిరి గణేష్ పాల్గొన్నారు.

## భారత్ ప్రపంచ శాంతి దూత

### జాతీయ సమైక్యతా సంఘటన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పరికిపండ్ల అశోక్

**మట్టెవాడ, జూన్ 23 (పీపుల్స్ డైరీ):** అంతర్జాతీయ చట్ట సూత్రాలను రక్షించడం, సామూహిక విధ్వంసక ఆయుధాలను నిర్మూలించడం, ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం, మానవ హక్కులను రక్షించడం, అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో న్యాయం సాధించడం, ప్రపంచ దేశాల మధ్య ప్రజాస్వామికరణను పెంచుకోవడం లక్ష్యాలుగా భారత్ ముందుకు పోతుందని, విశ్వగురు పాత్రకు ఇదే అసలు సిసలైన సమయమని, భారత్ మాత్రమే ప్రపంచ శాంతిదూత పాత్ర పోషించగలరని జాతీయ సమైక్యత సంఘటన జాతీయ ప్రధాన కార్యదర్శి, ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. సోమవారం వరంగల్ లో 'పీపుల్స్ డైరీ ప్రతినిధి'తో డాక్టర్ అశోక్ మాట్లాడుతూ ప్రపంచంలో ఆధిపత్య పోరుకు నడుం బిగించిన రెండు అగ్ర రాజ్యాల క్రీడలో ఇరాన్, ఇజ్రాయిల్ నలిగిపోతున్నాయని, అమెరికా దాడుల అనంతరం ఇరాన్ అధ్యక్షుడితో ఫోన్లో మాట్లాడిన భారత ప్రధాని మోదీ యుద్ధ విరమణకు ఒప్పించే ప్రయత్నాలు చేశారని, దీంతో భారత్ ఏదో ఒకవైపు నిలబడి మద్దతు ఇచ్చే ప్రసక్తి లేదని తేలిపోయిందని, ఇరువైపులా శాంతిస్థాపన భారతదేశ లక్ష్యమని ప్రపంచానికి స్పష్టమైందన్నారు.



దీంతో భారత్ కు ప్రపంచ శాంతిదూతగా గుర్తింపు లభించిందని డాక్టర్ అశోక్ అన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి భారత్ ఓ ప్రత్యేక విదేశాంగ అలీన విధానాన్ని పాటిస్తోందనీ, రెండో ప్రపంచ యుద్ధానంతరం ప్రపంచం రెండు గ్రూపులుగా విడిపోయినప్పుడు అమెరికా, సోవియట్ల మధ్య చిన్నా చితక దేశాలు అతలాకుత లమయ్యాయన్నారు. స్వాతంత్ర్యానంతరం భారత దేశాన్ని కూడా ఇరుపక్షాలు తమవైపు ఉండాలంటూ ఆహ్వానించా యి, సోవియట్ తో భారతీయ పాలకులకు మంచి స్నేహం ఉన్నప్పటికీ దాన్ని పక్కనపెట్టి ఎటువైపు మొగ్గకూడదని నిర్ణయాన్ని తీసుకున్నారు, మరికొన్ని దేశాలతో కలిసి తృతీయ దేశాల సమాఖ్యను అలీన ఉద్యమాన్ని ప్రారంభించా యి. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రపంచవ్యాప్తంగా పలు ప్రధాన దేశాలు ఇరువైపుల మోహరించి యుద్ధానికి తెగబడే పరిస్థితులు ఏర్పడ్డాయ న్నారు. భారత్ ఎటువైపు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా మద్దతు ఇచ్చే పరిస్థితి లేదు, దీంతో మధ్యవర్తి పాత్రను మాత్రమే పోషించగలిగే వెసులుబాటు ఉంది. అదే సమయంలో విశ్వ గురువుగా గుర్తింపు పొందే అవకాశం ఆసన్నమైందని చెప్పారు.

# వ్యవసాయ మార్కెట్లో ఈ నామ్ పద్ధతిని రద్దు చేయాలి!

## జెడిఎంకి రైతు సంఘాల నాయకుల వినతి

**మట్టెవాడ, జూన్ 23 (పీపుల్స్ డైరీ):** వరంగల్ వ్యవసాయ మార్కెట్లో అమలవుతున్న ఈ నామ్ పద్ధతిని రద్దు చేయాలని కోరుతూ సోమవారం మార్కెటింగ్ శాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్ ను రైతు సంఘాల నాయకులు కలిసి వినతి పత్రం సమర్పించారు. వ్యవసాయ మార్కెట్ లోని పసుపు యార్డులో గత కొంతకాలంగా అమలవుతున్న ఈ నామ్ విధానం ద్వారా రైతులు నష్టపోతున్నారని కావున దీనిని రద్దు చేయాలని జెడీఎంని వారు కోరారు. ఒకసారి బిడ్డింగ్ అయిన తర్వాత రైతు తెచ్చిన సరుకులు వ్యాపారి కొనకపోతే మరోసారి బిడ్డింగ్ చేసే అవకాశం లేనందువల్ల రైతు మరుసటి రోజు వరకు అక్కడే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని దీనివల్ల రైతుకు నష్టం జరుగుతోందని వారు తెలిపారు. ఒకవేళ రైతుకు అనుకున్నంత ధర రాకపోవడంతో చేసేదేమీ లేక మళ్లీ మరుసటి రోజు ఉండడం ఎందుకని తక్కువ ధరకే అమ్ముకొని పోతున్నారని ఈ విధానం వ్యాపార వర్గాలకు అనుకూలంగా ఉందని వారు అన్నారు. రైతు ఉత్పత్తులకు ఎంత ధర పలికిందనేది వ్యాపారులు చెప్పేంతవరకు వారికి తెలియడం లేదన్నారు. రైతు ఉత్పత్తులను వ్యాపారులు కొనుగోలు చేయకుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇదేకాక



మార్కెట్లో రెండోసారి బిడ్డింగ్ ఏర్పాటు చేయాలని లేదా ఈ నామ్ పద్ధతిని రద్దుచేసి పాత పద్ధతిని అమలు చేయాలని సంఘాల నాయకులు కోరారు. జెడీఎంని కలిసిన వారిలో తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సోమిడి శ్రీనివాస్, అఖిల భారత రైతు కూలీ సంఘం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి రాచర్ల బాలరాజు, అఖిల భారత కిసాన్ సంఘటన్ సుధమల్ల భాస్కర్, అఖిలభారత కిసాన్ సంయుక్త సభ జిల్లా కన్వీనర్ వల్లందాస్ కుమార్ లు ఉన్నారు.

## ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీల ఎన్నిక

**చిట్యాల, జూన్ 23 (పీపుల్స్ డైరీ) :** టేకుమట్ల మండలంలోని ఆసిరెడ్డిపల్లి రామకృష్ణాపూర్ వి గ్రామాల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీలను ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి జిల్లా నాయకులు రేణుకుంట్ల సంపత్ మాదిగ మండల అధ్యక్షులు రేణుకుంట్ల శంకర్ మాదిగ ఆధ్వర్యంలో సోమవారం ఎన్నుకున్నారు. ఆశీరెడ్డి పల్లి గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఎల్కటి సదానందం, ఉపాధ్యక్షులుగా మేరుగు సంపత్, అధికారప్రతినిధిగా మేరుగు రాజపోషయ్య ప్రధాన కార్యదర్శిగా మైస రాజు కార్యదర్శిగా మేరుగు సదయ్య కోశాధికారిగా కల్వల చిరంజీవి ప్రచారక్షర్యదర్శిగా దసారపు నరేష్ ఎన్నికయ్యారు. రామకృష్టపూర్ (వి) గ్రామ కమిటీ అధ్యక్షులుగా రేణుకుంట్ల ప్రవీణ్ ఉపాధ్యక్షులుగా కన్నూరి కుమార్, అధికారప్రతినిదిగా కట్ల హరీష్, ప్రధానకార్యదర్శిగా రత్న రమాకాంత్ కార్యదర్శిగా అల్లకొండ ప్రవీణ్ కోశాధికారిగా లద్దునూరి నితిన్ ప్రచారకార్యదర్శిగా దసారపు రంజిత్ లను



ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రెండు గ్రామాల కమిటీ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## యువ వికాసం నిధులు మంజూరు చేయాలి

### మారపల్లి మల్లేష్



**చిట్యాల, జూన్ 23(పీపుల్స్ డైరీ) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కింద ఎంపికైన లబ్ధిదారుల పేర్లు ప్రకటించి లబ్ధిదా రులకు నిధులు మంజూరు చేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జయశంకర్ భూపాల పల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించడానికి రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రూ. 50 వేల నుండి రూ. 4 లక్షల వరకు రుణాలు అందిస్తామని చెప్పి రూ. 6వేల కోట్లను కేటాయించడం జరిగిందని ప్రభుత్వం ప్రకటించడం జరిగిందన్నారు. ఈ పథకానికి రాష్ట్రంలోని నిరుద్యోగులు అర్హులు 16 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2న లబ్ధిదారులకు నిధులు మంజూరు చేస్తామని రుణాల మంజూరు పత్రాలను అందిస్తామని ప్రభుత్వం తెలిపి ఇంతవరకు వారికి మంజూరు పత్రాలను అందించకపోవడం సరైంది కాదన్నారు.

## నేడు రైతులతో సీఎం ముఖాముఖీ



**మహబూబాబాద్, జూన్ 23 (పీపుల్స్ డైరీ) :** వానాకాలం 2025 కి సంబంధించి పంట సాగు కై పెట్టుబడి సాయాన్ని రైతు భరోసా పథకం ద్వారా నిధులను విజయవంతంగా రైతుల ఖాతాలో జమ చేసిన సందర్భంగా ఈనెల 24న సాయంత్రం 6 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, హైదరాబాద్ నుండి రైతులతో ముఖాముఖి నిర్వహించ నున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోనీ (49) రైతు వేదికలలో పండుగ వాతావరణం లో నిర్వహించేందుకు ప్రతి రైతు వేదిక వద్ద అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు డిఏఓ పేర్కొన్నారు. ప్రత్యేకంగా నోడల్ ఆఫీసర్ గా మండల స్థాయి అధికారులు నియమించి, రైతు వేదికల వద్దకు ప్రజాప్రతినిధులు రైతులు చేరుకునేలా ఆదేశాలు జారీ చేసినట్లు, జిల్లాలో 205789 మంది రైతులకు రైతు భరోసా రూపాయలు 2434570876 డబ్బులు వారి వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల తెలిపారు. కావున జిల్లాలోని రైతులందరూ సంబంధిత రైతు వేదికలలో ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆమె కోరారు.

## గ్రీవెన్స్ దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో



**మహబూబాబాద్, జూన్ 23(పీపుల్స్ డైరీ) :** ప్రజలు గ్రీవిన్స్ లో పలు సమస్యలపై చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మ చారీతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించా రు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబందించి వచ్చిన (106) దరఖా స్తులను సబంధిత శాఖల అధికారులకు సత్వర పరిష్కారం కొరకు ఆదేశించారు. ఈ ప్రజావాణిలో జెడ్.పి సీఈఓ పురుషోత్తం, డి.ఆర్.డి.ఓ మధుసూధనరాజు, హౌసింగ్ డి.ఈ రాజయ్య, ఏ.డి.సర్వే ల్యాండ్ నరసింహా మూర్తి, డి.ఎం.ఇండస్ట్రీ శ్రీమన్నారాయణ, బి.సి, ఎస్.సి, ఎస్.టి, మైనారిటీ డెవలప్మెంట్ అధికారులు నరసింహస్వామి, శ్రీనివాసరావు, శ్రీనివాస్, డి.పి.ఓ హరిప్రసాద్,డి.హెచ్.ఓ మరియన్న, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, ఎల్.డి.ఎం.సత్యన్నారాయణ మూర్తి, పెన్షన్ అధికారి శంకర్, కలెక్టరేట్ ఏ.ఓ పవన్ కుమార్, సి.సెక్షన్ సూపరింటెండెంట్ వినోద్, భూభారతి కోఆర్డినేటర్ సురేష్, మండలాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నిక ఏదైనా ఎగిరేది గులాబీ జెండానే

## మార్పు కావాలనుకున్నవారే తలలు పట్టుకుంటున్నారు - మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

**మొగుళ్ళపల్లి జూన్ 23(పీపుల్స్ డైరీ) :** ఎన్నిక ఏదైనా ప్రత్యర్థి ఎవరైనా ఎగిరేది గులాబీ జెండానే అని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని అమ్మ గార్డెన్ ఫంక్షన్ హాల్లో బిఆర్ఎస్ పార్టీ మొగుళ్ళపల్లి మండల అధ్యక్షులు బల్గురి తిరుపతి రావు ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలల్లో కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి గులాబీ జెండా సత్తా చాటాలని రాష్ట్రంలో మార్పు కావాలి అని కోరుకున్న ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ కు అధికారం అప్పచెప్పి తప్పు చేశామంటూ బాధపడుతున్నారని. గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పంచాయతీ రాజ్ చట్టాన్ని బలోపేతం చేసి గ్రామాలను అభివృద్ధి చేసుకున్నాం. కాంగ్రెస్ పార్టీ యొక్క దొంగ హామీల పై, కేసీఆర్ చేసిన అభివృద్ధి పై గ్రామాల్లో చర్చ జరపాలని, కాంగ్రెస్ పార్టీ దీపం ఉండగానే ఇళ్ళు చక్కబెట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. మనమేందో మన పార్టీ సత్తా ఏందో మొన్న జరిగిన సభలో జనసంద్రమే తెలిపింది. భూపాలపల్లి నియోజకవర్గంలో ప్రతి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తకి అండగా ఉంటాం. మరో పదిహేను రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది ఎన్నిక ఏదైనా, అభ్యర్థి ఎవరైనా ఎగిరేది గులాబీ జెండానే అని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట



రమణా రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ రెండున్నర ఏండ్ల పరిపాలనలో హంగు ఆర్భాటాలకి పరిమితమైంది. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దిగాలు పడేలా చేశారు. రేవంత్ రెడ్డి పాలన అంతా ఆగమాగమే. అయిన కాంగ్రెస్ పార్టీ. స్థానిక సంస్థల ఎన్నికలు ఎక్కడ పెడితే ఏమవుతుందో అని భయపడుతు న్నారు. ఇంకో పదిహేను రోజులో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం



ఉంది ఎన్నిక ఏదైనా అది సర్పంచ్ ఎన్నికైన, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికైన ఎగిరేది బిఆర్ఎస్ జెండానే గెలిచేది బిఆర్ఎస్ పార్టీనే. అందుకే ప్రతి కార్యకర్త తానే అభ్యర్థిగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ అభ్యర్థిని గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈసమావేశంలో భూపాలపల్లి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, జిల్లా, మండల, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పీపుల్స్ డైరీ
కరీంనగర్
మంగళవారం, 24 జూన్ 2025
సంపుటి : 15, సంచిక : 51


# దేశ ఐక్యత కోసం ప్రాణాలర్పించిన ధీశాలి డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ

**బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**



**మట్టెవాడ, జూన్ 23 (పీపుల్స్ డైరీ) :** డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా ఆయన చేసిన త్యాగాలను, ఆశయాలను స్మరించుకుంటూ బిజెపి వరంగల్ జిల్లా కార్యాలయం ధర్మారంలో బిజెపి నాయకులతో కలిసి చిత్రపటానికి పూలమాల వేసి బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా గంట రవి మాట్లాడుతూ సాంస్కృతిక, ఆర్థిక జాతీయవాదమే పునాదిగా, సనాతన ధర్మ రక్షణే ధ్యేయంగా భారతీయ జనసంఘ్‌ను స్థాపించిన మార్గదర్శి, అఖండ భారతమే ఆదర్శంగా, ప్రజల సంఘటిత శక్తే సిద్ధాంతంగా పనిచేసిన కర్మశీలి "ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిశాన్ నహీ చలేగా" అనే నినాదంతో దేశ ఐక్యత కోసం తన ప్రాణాలు అర్పించిన ధైర్యశాలి, జీవితాంతం హైందవ సాంస్కృతిక వికాసం కోసమే కృషి చేసిన నిత్య చైతన్యశీలి అని అన్నారు. వారు స్వతంత్ర భారతదేశ తొలి పరిశ్రమల మంత్రిగా, జమ్మూ కాశ్మీర్ కు ప్రత్యేక హెూదా వ్యతిరేకిస్తూ పోరాటం చేసిన ఆయన, 1953లో అనుమానాస్పద పరిస్థితుల్లో జైలులో ప్రాణాలు కోల్పోయారు. అనంతరం కార్యాలయ ఆవరణలో భారత ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల వికసిత్ భారత్ అమృతకాలంలో భాగంగా అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమంలో ఒక మొక్కను నాటారు. అదేవిధంగా ప్రతి బూత్ పరిధిలో 11 మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు వంగాల సమ్మిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్, రత్నం సతీష్ సా, వన్నాల వెంకటరమణ, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గట్టిగొప్పుల రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, బైరి మురళీకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్, మాచర్ల దీనదయాల్, పోలేపాక మార్టిన్ లూథర్, బైరి నాగరాజు, ఆడెపు వెంకటేష్, కూచన క్రాంతి కుమార్, పెద్ది నవీన్, జలిగేపు ప్రసన్న రాంప్రసాద్, ముంద్రాతి వెంకటేశ్వర్లు, బండి సుజాత, కొంతం సంగీత్, కందుకూరి శ్రీనివాస్, అల్లి అజయ్, జెట్టీ శివప్రసాద్, పూదరి అజయ్, రాజేష్, ముత్తినేని రవికుమార్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్యామ ప్రసాద్ ముఖర్జీని ఆదర్శంగా తీసుకోవాలి

**చిట్యాల, జూన్ 23 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండలాధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో శ్యామ ప్రసాద్ ముఖర్జీ 72వ వర్ధంతిని నిర్వహించారు. అనంతరం మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఒక హిందూ భావాజాలం కలిగిన వ్యక్తి అఖండ భారతావనిని నిర్మించాలని దృఢ సంకల్పంతో అహర్నిశలు దేశం కోసం పరితపించిన మహనీయుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని దానిలో భాగంగానే ఒకే దేశం ఒకే ప్రధాని అనే నినాదంతో ఆనాడు భారతీయ జన సంఘ్ ను స్థాపించి అది అనంతరం జనతా పార్టీగా ఉద్భవించి ఇప్పుడు భారతీయ జనతా పార్టీగా మారి దేశం కోసం ధర్మం కోసం పనిచేసే ఏకైక పార్టీ ప్రపంచంలో ఏదైనా ఉన్నది అంటే అది భారతీయ జనతా పార్టీ మాత్రమేనని ఇలాంటి పార్టీని అందించిన శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఉప న్యాయవాదిగా ఒక రాజకీయ వాదిగా ఒక జాతీయ భావం కలిగి సమాజ సేవ కలిగినటువంటి మహనీయుడు ముఖర్జీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు తీగల జగ్గయ్య సీనియర్ నాయకుడు సుద్దాల వెంకట రాజ వీరు గుండ సురేష్ గోపగాని స్వామి వెంకటేశ్వర్లు మార్త అశోక్ రాయిని శ్రీనివాస్ సారంగపాణి చింతల రాజేందర్ సాదా సదానందం అనుప మహేష్ కేంసారపు ప్రభాకర్ ర్యాకం శ్రావణ్ సూర శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## దళితుల కోసం పని చేసేది బీజేపీ మాత్రమే

**బీజేపీ హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు రావు పద్మరెడ్డి**




**హనుమకొండ, జూన్ 23 (పీపుల్స్ డైరీ) :** భారతదేశ ప్రధానిగా నరేంద్ర మోడి 11 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా వారి పాలన లో జరిగిన సేవ సుపరిపాలనపై సోమవారం హనుమకొండ కంచరకుంట్లలో బిజెపి హనుమకొండ జిల్లా ఎస్సీ మోర్చ అధ్యక్షులు సంద్ర మధు అధ్యక్షతన దళిత బస్తీలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి హాజరై ఈ 11 సంవత్సరాల పాలనలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రజలకు ముఖ్యంగా దళితుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన వివిధ పథకాల గురించి వివరించారు. రావు పద్మ రెడ్డి మాట్లాడుతు భారత ప్రధాని నరేంద్ర మోడీ అధికారం చేపట్టి 11 సంవత్సరాలు వికసిత్ భారత్ అమృతకాలం సేవ సుపరిపాలన సందర్భంగా దేశ ప్రధాని తీసుకున్నటువంటి చారిత్రాత్మకమైన నిర్ణయాలను మరియు పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా రచ్చబండ కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు విస్తృత ప్రచారం చేస్తూ, మోడీ ప్రభుత్వం 80 శాతం ప్రజలకు ప్రతి వ్యక్తికి 5 కేజీల బియ్యం చొప్పున ఆహార భద్రత కార్డు కలిగిన ప్రజలందరికీ ఉచితంగా అందిస్తుందన్నారు. 370 ఆర్టికల్ భారతదేశంలో అంతర్భాగం అని దీనిని ఎవరు విడదీయరన్నారు. అయోధ్య రామ మందిరం పూర్తి చేయడంలో ప్రధానమంత్రి మోడీ కృషి అమోఘం అన్నారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా ఉగ్రవాదాన్ని నలిపివేశారని ఇది మోడీ ప్రభుత్వం ఘనత అన్నారు. 2014 నుండి 2024 వరకు రైతులకు బిజెపి ప్రభుత్వం చేపట్టిన ఎంఎస్పి ద్వారా రైతులు రెట్టింపు ఆదాయం పొందారని పేర్కొన్నారు. పిఎం కిసాన్ ద్వారా దేశంలో 12 కోట్ల రైతులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఓరుగల్లు మహానగరంకు స్మార్ట్ సిటీ, అమృత్ పథకం, హృదయ్ పథకం, కేఎంసి సూపర్ స్పెషలిటీ హాస్పిటల్, ఎంజీఎం లో ఆక్సిజన్ ప్లాంట్, కోట్ల రూపాయలతో కాజీపేట జంక్షన్, వరంగల్ రైల్వే స్టేషన్ అభివృద్ధి, కాజిపేట్ కోచ్ ఫ్యాక్టరీ, రామప్ప కు యూనిస్కో, సమ్మక్క సారలమ్మ గిరిజన యూనివర్సిటీ, కాకతీయ టెక్స్టైల్ పార్క్ ఇలా అనేక పథకాల ద్వార కోట్ల రూపాయల నిధులను ఓరుగల్లు మహా నగరానికి ఇచ్చిన ఘనత బీజేపీ అని అన్నారు.



## ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**శంకరపట్నం, జూన్ 23 (పీపుల్స్ డైరీ) :** శంకరపట్నం పోలీస్ స్టేషన్‌కు నూతనంగా వచ్చిన ఎస్ఐ శేఖర్ రెడ్డిని సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో కేశవపట్నం గ్రామ శాఖ అధ్యక్షుడు మొలంగూరి సదానందం, జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు తిరుపతి, శంకరపట్నం మాజీ మండల యూత్ అధ్యక్షుడు హిసాముద్దీన్, టౌన్ ప్రెసిడెంట్ పూరెల్ల ప్రశాంత్, గౌడ్ బిసి జిల్లా ప్రధాన కార్యదర్శి బొంగోని శ్రావణ్, మాజీ వార్డు మెంబర్ గోడిశాల శ్రీకాంత్, మాజీ యూత్ జిల్లా కార్యదర్శి గోడిశాల ఎస్ఐ శేఖర్ రెడ్డిని శాలువాతో సన్మానించిన వారిలో ఉన్నారు.

## తహసీల్దార్ సురేఖను కలిసిన జక్కని సంజయ్



**శంకరపట్నం, జూన్ 23 (పీపుల్స్ డైరీ) :** శంకరపట్నం మండల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన సురేఖను బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కని సంజయ్ కుమార్, సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన సురేఖకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ మండల అధికార ప్రతినిధి కోడూరి మహేష్, డప్పు కళాకారుల సంఘం మండల అధ్యక్షుడు చల్లూరి రాజేందర్, ఎంఆర్పీఎస్ మండల కార్యదర్శి యమునూరి నాగరాజు, చల్లూరి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



**శంకరపట్నం, జూన్ 23 (పీపుల్స్ డైరీ) :** ఆర్థిక సమస్యలతో మద్యానికి బానిసై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం జరిగింది. స్థానిక ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన తడిగొప్పుల సంపత్(45)మద్యానికి బానిసై, ఆర్థిక సమస్యలతో ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేయగా వెంటనే ఎంజిఎం హాస్పిటల్, వరంగల్‌లో చికిత్స పొందుతూ, సోమవారం మధ్యాహ్నం మరణించినట్లు, మృతుడి భార్య కేశవపట్నం పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు చేయగా ఫిర్యాదు మేరకే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు.

## అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా : వ్యక్తి మృతి




**గణపురం, జూన్ 22 (పీపుల్స్ డైరీ) :** ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... గణపురం మండలంలోని లక్ష్మారెడ్డి పల్ల గ్రామానికి చెందిన ఓద్దుల రాంరెడ్డి (46) తన వ్యవసాయ పొలంలో ట్రాక్టర్ కల్టివేటర్ కొడుతుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ అదుపుతప్పి తలకిందు లుగా బోల్తా పడడంతో రాంరెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య జ్యోతి, కూతురు అంజలి, కుమారుడు అక్షిత్ రెడ్డి ఉన్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రాంరెడ్డి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఎమ్మెల్యే నాగరాజును కలిసిన చందర్



**హనుమకొండ, జూన్ 23 (పీపుల్స్ డైరీ) :** వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజును కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యకర్తల సమస్యలను పరిష్కరిస్తూ వారిని కాపాడుకుంటానని తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షునిగా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు జితేందర్,ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి,రేవూరి ప్రకాష్ రెడ్డి,టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య,కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ సేవాదళ్ నాయకులు మీరా స్వామి, పరకాల పట్టణ కాంగ్రెస్ నాయకు లు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్ష పదవితో మరింత బాధ్యత పెరిగిందని,జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాలాల్ నియోజకవర్గ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడాలి

**వ్యవసాయ అధికారులు, డీలర్లతో కలెక్టర్ సమీక్ష**

**రంగారెడ్డి, జూన్ 23(పీపుల్స్ డైరీ) :** జిల్లాలోని రైతులకు ఎక్కడా ఎరువుల కొరత లేకుండా వ్యవసాయ అధికారులు డీలర్లు సమన్వయంతో పనిచేసి రైతులకు కావలసిన ఎరువులను సకాలంలో అందించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశం మందిరంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎరువుల సరఫరా పై జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి, వ్యవసాయ అధికారులు, ఎరువుల డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల వ్యవసాయ అధికారులు ఆయా మండలాల్లో పండే పంటలు, వాటి విస్తీర్ణనానికి ఏ మేరకు ఎరువుల అవసరం అవుతాయని ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకుని కావాల్సిన ఎరువులను ఆయా కంపెనీల డీలర్లతో మాట్లాడి గోదాములలో నిల్వ ఉంచాలని అన్నారు. మార్కెట్లో మంచి రాబడి వచ్చే ఎరువులపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. సహకార శాఖ వ్యవసాయ శాఖ అధికారులు తమ సొసైటీల ద్వారా సమన్వయంతో ఎరువు ల సరఫరాలో ఎలాంటి సమస్యలు లేకుండా చేసుకోవాలని సూచించారు. మండలాల వారిగా అధికారులతో ఏదైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. డీలర్లు సరైన సమయంలో ఎరువులను తెప్పించాలని గోదాములు సరిపడా లేకుంటే అద్దెకైన కొంతకాలం తీసుకొని నిలువ చేయాలని అన్నారు. విత్తనాల విషయంలో మంచి నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించాలని మండల స్థాయి అధికారులు గుర్తించాలని తెలిపారు. రైతు భరోసా పడిన రైతులను మంగళవారం రైతు వేదిక వద్దకు తీసుకురావాలని తెలుపుతూ మంగళవారం ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖాముఖి కార్యక్రమం ఉన్నందున రైతు వేదికలకు రైతు భరోసా పడిన రైతులను తీసుకొని రావాలని మండల వ్యవసాయ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నర్సింహా రావు, డిసిఎస్ఓ, మండలాల వ్యవసాయ అధికారులు, డీలర్లు వివిధ కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.






## పోతిరెడ్డిపల్లిలో పశువైద్య శిబిరం

**రాయపర్తి, జూన్ 23 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని పోతిరెడ్డీపల్లి గ్రామంలో...సీజనల్ వ్యాధులు, పశువులకు వచ్చే దీర్ఘకాలిక రుగ్మతలను, అరికట్టి పశువుల సంరక్షణే లక్ష్యంగా వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పోతిరెడ్డిపల్లి గ్రామంలోనీ పశు వైద్య శిబిరాన్ని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పాడి రైతులను ఆదుకోవడానికి తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందని,గ్రామీణ ప్రాంతంలోని యువత డైరీ పౌల్ట్రీ లపై దృష్టి సారించాలని తెలిపారు,పాడి రైతులు సొసైటీలోని రైతుల ద్వారా పశుసంపదను అభివృద్ధి చేసుకోవాలని గ్రామంలోని మహిళలు కంపోస్ట్ షెడ్డులను ఏర్పాటు చేసుకొని మండలంలో ఆదర్శ గ్రామంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి కాజమియా,తొర్రూర్ బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్,రాయపర్తి మండల మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మొరిపిరాల ఎంపీటీసీ కోఆర్డినేటర్ మండల ముఖ్య నాయకులు నంగునూరీ అశోక్ కుమార్, నాయకులు కొండం రామ్ నర్సింహారెడ్డి మందపురి మహేందర్,చిర్ర మల్లయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య, మందపురి అశోక్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు



**హుజురాబాద్, జూన్ 23 (పీపుల్స్ డైరీ) :** హుజురాబాద్ మున్సిపాలిటీ 13వ వార్డులో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్ధిదారుల గృహ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. అనంతరం లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి సందమల్ల బాబు, పట్టణ మహిళా అధ్యక్షురాలు వేముల పుష్పలత, యువజన కాంగ్రెస్ నాయకులు సందమల్ల నరేష్, పార్టీ సీనియర్ నేతలు మోరే తిరుపతి, కొండ్ర అజయ్, కొండ్ర కనకయ్య, వార్డు ఆఫీసర్ రాము తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదలకు ఆవాసం కల్పించడం ద్వారా వారి జీవితాల్లో మార్పు తీసుకొస్తామని పేర్కొన్నారు. భవిష్యత్‌లో మరిన్ని పథకాలతో పేదల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని వారు హామీ ఇచ్చారు.

## ఫ్లెక్స్ షాప్‌ను ప్రారంభించిన ఎంపీపీ శ్రీనివాస్



**చేగుంట, జూన్ 23 (పీపుల్స్ డైరీ) :** మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలోని చేగుంట పట్టణంలో నూతన శ్రీనివాస డిజిటల్ ఫ్లెక్స్ మరియు ప్రింటింగ్ ఫ్లెక్స్ షాపును మాజీ మెదక్ జిల్లా ఎంపీపీల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు చేగుంట ఎంపీపీ మాసుల చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభం చేశారు అదేవిధంగా ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుద్యోగులు కష్టపడి పని చేసుకుని జీవనం గడపాలని ఎలాంటి అవసరతలు ఉన్న ప్రజాప్రతినిధులకు తెలపాలని సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెడు అలవాట్లకు దూరంగా ఉండి ప్రతి ఒక్కరు పని చేసుకుని అమ్మా నాన్న తో మంచిగా కుటుంబం జీవన ఆధారం ముందుగా ఉండి ప్రోత్సహిస్తూ బ్రతకాలని సూచించారు అనంతరం ఈ కార్య క్రమంలో శ్రీనివాస్, శశికాంత్, నవీన్ ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో ఓర్పుగా ఉంటూ నైపుణ్యాన్ని ప్రదర్శించి ఉన్నత స్థాయికి ఎదగాలి

**అట్టహాసంగా ప్రారంభమైన 39వ ఒలంపిక్ డే రన్ వేడుకలు**

**ప్రారంభించిన పాడి పరిశ్రమ అభివృద్ధి,క్రీడా యువజనుల శాఖ మంత్రి డా" వాకిటి శ్రీహరి**



**రంగారెడ్డి,జూన్ 23(పీపుల్స్‌డైరీ) :** క్రీడల్లో ఓర్పుగా ఉంటూ నైపుణ్యాన్ని ప్రదర్శించి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు తెలంగాణరాష్ట్ర పశుసంవర్ధక,పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య ,క్రీడలు, యువజనులశాఖ మంత్రి వాకిటి శ్రీహరి.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ ఎల్బీస్టేడియంలో నిర్వహించిన 39వఒలంపిక్ డే రన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణరాష్ట్ర పశుసంవర్ధక,పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య,క్రీడలు, యువజనులశాఖ మంత్రివర్యులు డా' వాకిటి శ్రీహరి, తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏపీ జితేందర్ రెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డి..ఒలంపిక్స్ డే రన్ సందర్భంగా మంత్రికి తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ,తెలంగాణ ఒలంపిక్స్ అసోసియేషన్ ఒలంపిక్ జ్యోతిని అందజేసి క్రీడాకారుల ధ్వనుల నడుమ ఘనంగా స్వాగతం పలుకగా జాతీయ స్థాయిలో ప్రతిభ కనపరచినటువంటి క్రీడాకారునికి నగదుతో కూడినటువంటి చెక్కును అందజేయడం జరిగింది.అనంతరం మంత్రివర్యులు మాట్లాడుతూ...క్రీడలపట్ల క్రీడల అభివృద్ధిపట్ల పెద్దలు మన ప్రియతమ నాయకులు రేవంత్‌రెడ్డి చాలాసానుకూలంగా ఉన్నారనికావున,ప్రతిఒక్కవిద్యార్థిని విద్యార్థులు తాము పాల్గొన్న క్రీడల్లో ఎంతో ఓర్పుగా తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ, ప్రభుత్వ సలహాదారులు జయేష్ రంజన్,డైరెక్టర్ సోనీబాలాదేవీ,సంబంధిత అధికారులుక్రీడాకారులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## డా.శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ పురస్కరించుకుని మొక్కలు నాటిన బీజేపీ నాయకులు



**హసన్‌పర్తి,జూన్ 23(పీపుల్స్‌డైరీ) :** డా.శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్‌దివస్‌ను పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలోఘనంగానివాళుల నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల అధ్యక్షులు మారం తిరుపతి నేతృత్వంలో జరిగింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు డా.ముఖర్జీ చిత్రపటానికిపుష్పాంజలిఅర్పించిఆయనసేవలను స్మరించు కున్నారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలునాటే కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈకార్య క్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ కృషిని అంకితం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మారుపెల్లి రామచంద్రారెడ్డి, రాష్ట్ర కిసాన్‌మోర్చా నాయకుడు పెద్ది మహేందర్ రెడ్డి, రైల్వే బోర్డు మెంబర్ దాసరిరాజు, ఓబీసీమోర్చా జిల్లాప్రతినిధి పెద్దమ్మనాగరాజు, నాయకులు జీలసురేష్ యాదవ్, గుర్రాల చంద్రమౌళి, మాజీ మార్కెట్ డైరెక్టర్ చేకిలం రాజేశ్వరరావు,మండలఉపాధ్యక్షులు బలగాని రవీందర్‌గౌడ్,ప్రధాన కార్యదర్శికోయడరాజు,కార్యదర్శులుదాది మధుసూదన్, ఒజ్జకుమార్, మట్టెడసుమన్,ఆర్మీశ్రీనివాస్, మహిళా మోర్చా నాయకులు పబ్బు ఉమా,రాణి పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో బలిదాన్ దివాస్



**ఏటూరునాగారం,జూన్23(పీపుల్స్‌డైరీ) :** మండల కేంద్రంలో సోమవారం మండల అధ్యక్షులు వినుకొల్లు చక్రవర్తి ఆధ్వర్యంలో జనసంగ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జి వర్ధంతి బలిదాన్ దివాస్ సందర్భంగా వారికి నివాళులు అర్పించి మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పళ్ళ బుచ్చయ్య, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు గండేపల్లి సత్యం, మండల ప్రధాన కార్యదర్శి కందడి ఏలేందర్, మహిళామోర్చా జిల్లాప్రధాన కార్యదర్శి ఈకమహాలక్ష్మి మండలఉపాధ్యక్షులుదుర్గం దుర్గారావు, సీనియర్ నాయకులు ఎర్రల్ల ఎల్లయ్య, మహిళా మోర్చ మండల అధ్యక్షురాలు పలకగంగ, బూతు అధ్యక్షులు ఎర్రల్ల శ్రీకాంత్, దుర్గం శ్రావణ్, జనగాంహరీష్ పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం సీసీ రోడ్లకు ఇచ్చిన 12కోట్లు..

### దుర్వినియోగం చేసిన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు అవసరమా...



**ఏటూరునాగారం,జూన్23(పీపుల్స్‌డైరీ)**కన్నాయిగూడెం మండల కేంద్రంలో బీజేపీ రాష్ట్ర దళిత మోర్చా అధికార ప్రతినిధి డా.జాడి రామరాజు నేతవిలేకరుల సమయ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం కన్నాయిగూడెం మండలానికి అభివృద్ధి కోసం మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా సీసీరోడ్లకు 12కోట్ల రూపాయలు ఇస్తే సైడ్ గ్రావెల్ పొయ్యకుండానే క్యూరింగ్ చెయ్యకుండా రొడ్డరోలర్ ఉపయోగించకుండా ప్రభుత్వ అధికార్లు గుత్తే దార్లు ఏకమై నిధులుతెరాస, కాంగ్రెస్ పార్టీలు నాయకులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ఈప్రాంత ప్రజలకు అవసరమా అన్నారు. బుట్టాయిగూడెం గ్రామ పంచాయితీ పరిధిలో అంగన్వాడి బిల్డింగ్ పూర్తి చేసినట్టు 8లక్షల రూపాయలు డ్రా చేసుకున్న బిఆర్ఎస్ నాయకులు చేసిన అవినీతి మద్దత్తు ఇస్తున్న కాంగ్రెస్‌పార్టీలు అవసరమో కాదో ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలు తెలుసు కోవాలని అన్నారు. నాడు దళిత బంధుకార్లు, టాక్టర్స్, టాటాఏసీలు తీసుకొని నేడు ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ నాయకులే తీసుకొని నిరుపేదలకు నాడు నేడు సంక్షేమ పథకాలు అందకుండా చేసిన కాంగ్రెస్ పార్టీ తెరాస పార్టీ ఈ ప్రాంతానికి అవసరమా కాదో ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలు తెలుసుకో వాలని అన్నారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్నా సంక్షేమ పథకాలు ప్రజలకు పార్టీలకు అతీతంగానిరుపేదలకు అందాలంటే బీజేపీ బలపర్చిన సర్పంచ్‌ఎంపీటీసీగెల్పించిమండలం అభివృద్ధికి సహకరించాలని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత కోరారు.

## దుద్దిల్ల శ్రీను బాబును కలిసిన యువజన కాంగ్రెస్ నేతలు

**టీపీసీసీ జనరల్ సెక్రటరీగా నియామకం కావడం పట్ల హర్షం**



**హుజురాబాద్ జూన్ 23(పీపుల్స్ డైరీ)** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకమైన దుద్దిల్ల శీను బాబుని హుజురాబాద్ ప్రాంతానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్ పంజాల అరవింద్ ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబద్ధత మరియు పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్నటువంటి శ్రీను బాబుకి ఈ పదవి దక్కడం ఆనందంగా ఉందని అన్నారు.శీను బాబు నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని సమర్ధవంతమైన నాయకుడికి మంచి పదవిని ఇచ్చి సత్కరించిన కాంగ్రెస్ పార్టీకి మరియు పార్టీ నాయకత్వానికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ హుజురాబాద్ మండల అధ్యక్షుడు పంజాల అరవింద్ , ఎన్ ఎస్ యు ఐ కమలాపూర్ మండల అధ్యక్షుడు బొంకూరి కుమార్ సాయి , సాయి వివేక్ ,త్రిషాంత్ సాయి తేజ ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన దర్బార్‌లో దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ**



**ఏటూరునాగారం,జూన23(పీపుల్స్ డైరీ) :** స్థానిక ఐటిడిఏ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్ లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులకు ప్రాజెక్ట్ అధికారి చిత్ర మిశ్ర ఆదేశించినారు.ఈ గిరిజనదర్బార్‌లో వివిధ మండలాల నుండి వచ్చిన గిరిజనులు 27దరఖాస్తులు చిత్ర మిశ్ర కి స్వయంగా గిరిజనులు సమర్పించడం జరిగింది. కంతనపల్లి గ్రామం కన్నాయిగూడెం నుండి ఆర్డర్ సీఎంఏ నం. 14 ఆఫ్ 2013 తేది: 03.12.2013 జడ్జిమెంట్ కాపీ సర్టిఫై చేసి ఇవ్వగలరని, రాయిని గూడెం గ్రామం రాయిని గూడెం మండల్ నుండి జయశంకర్ భూపాలపల్లి జిల్లా మలహార్ రావు మండలం తాటిచెర్ల ఏయుఎస్ టిబాయ్స్ హాస్టల్ యందు వాచ్మెన్‌గా విధులు నిర్వహిస్తున్నాను ములుగు జిల్లా గోవిందరావు పేట మండలం ఏ హెచ్ ఎస్ టి గర్ల్స్ ఊరట్టం డిప్యుటేషన్‌గా బదిలీ గూర్చి దరకాస్తు చేసినారు. మొద్దులగూడెం గ్రామం పేట మండల్ ములుగు జిల్లా నుండి బద్రాచలండిఇఓ కళాశాలలో అప్లయి చేసుకొనుటకు అజేన్సి సర్టిఫికేట్ అనుమతి గూర్చి దరకాస్తు చేసినారు. ఘనపూర్ గ్రామం జన్గాన్ మండల్ జన్గోన్ జిల్లా నుండి సి ఆర్ టి మండల్ నుండి ములుగు జిల్లా కు బదిలీ చేయుట గూర్చి దరకాస్తు చేసినారు.కంతన పల్లి గ్రామం కన్నాయిగూడెం మండల్ నుండి ఏజెన్సి ప్రాంతం లో భుబారతి సదస్సులు గ్రామస్తులను భాగస్వామ్యం చేస్తూ గ్రామసభలు, రెవెన్యుశాక ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ చేపట్టుట గూర్చి దరకాస్తు చేసినారు. తిరుమల గండి (వెంకటమ్మ గుంపు) గ్రామం గంగారం మండల్ మహబూబాబాద్ జిల్లా నుండి నిరుద్యోగి అయిన నాకు ఉద్యోగ అవకాశం కల్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. చల్వాయి గ్రామం గోవిందరావు పేట మండల్ ములుగు జిల్లా నుండి సోలార్ ఫెన్సింగ్ వేయుటకు మరియు రిపేరు వర్క్ చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. దోమెడ గ్రామం మంగపేట మండల్ నుండి ఆర్వో ఎఫ్ ఆర్ హక్కు పత్రం కలిగిన భూమిని రెంజర్ అశోక్ మీద పిర్యాదు చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. ఆకులవారి ఘనపురం గ్రామం ఏటూర్ నాగారం మండల్ నుండి అటవీ హక్కుల చట్టం 2006లోబడి సాగు చేస కుంటున్న భూమికి గిరిజనుల మయిన మాకు పోడు పట్టాలు ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. ఆకులవారి ఘనపురం గ్రామం ఏటూర్ నాగారం మండల్ నుండి అటవీ హక్కుల చట్టం 2006కి లోబడి వ్యవసాయం సాగు చేసుకుంటున్న భూమికి గిరిజనులం అయిన మాకు పోడు పట్టాలు ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. తాడ్వాయి మండల్ ములుగు జిల్లా నుండి శ్రీ సమ్మక్క జాతర బక్తులకు తాడ్వాయి మండల కేంద్రంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షా నుండి వినహాయింపు గూర్చి దరకాస్తు చేసినారు. చెందరు పట్ల గ్రామం వాజేడు మండల్ ములుగు జిల్లా నుండి నిరుపేద కుటుంబానికి చెందినా విద్యార్దికి గురుకుల పాటశాల ఏపీఆర్ఎస్ ఏటూర్ నాగారంలో 7వ తరగతి సీటు ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. వీరాపూర్ గ్రామం ఏటూర్ నాగారం మండల్ నుండి పాటశాలలో ఉద్యోగ ఉపాది కల్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. కామారం గ్రామం తాడ్వాయి మండల్ నుండి హార్టికల్చర్ భూములు రక్షణ గూర్చి దరకాస్తు చేసినారు. కామారం గ్రామం తాడ్వాయి మండల్ నుండి శ్రీ సమ్మక్క వైద్య నిలయం దెగ్గర కరెంట్ స్థంబాలు ఏర్పాటు చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. నిమ్మగూడెం గ్రామం మంగపేట మండల్ ములుగు జిల్లా నుండి ఏదైనా ఉద్యోగం కల్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. కన్నాయి గూడెం మండల్ నుండి ఎన్ఆర్ఈజీఎస్‌కి పర్మినెంట్ ఏపీఓని నియమించుట గూర్చి విన్నపము.ముప్పన పల్లి గ్రామం కన్నాయి గూడెం మండల్ నుండి ఆర్ఓఎఫ్ఆర్ భూమికి బోరు వేసుకోవడానికి అనుమతి ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. భూపతి పురం గ్రామ తాడ్వాయిమండల్ నుండి ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. భూపతిపురం గ్రామం తాడ్వాయి మండల్ నుండి ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేయుట గూర్చి విన్నపము. నల్లగుంట మినాజిపేట గ్రామం మహాముత్తారం మండల్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి గిరివికాసం పతకాలు మాకు అందడం లేదు కావున మాకు అందించగలరని దరకాస్తు చేసినారు. నల్లగుంట మినాజిపేట గ్రామం మహాముత్తారం మండల్ జయశంకర్ భూపాల పల్లి జిల్లా నునిడ్ నా యొక్క తండ్రి మరణించడం వలన వారసత్వంగా ఆ పట్టని నా యొక్క పేరు మీదకి మారుచుట గూర్చి దరకాస్తు చేసినారు. అల్లంవారి ఘనపురం గ్రామం ఏటూర్ నాగారం మండల్ నుండి ఆర్ఓ ఎఫ్ ఆర్ పట్టా భూమి ఆన్లైన్ చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. చింత కుంట గ్రామం మంగాపేట మండల్ నుండి ఏదైనా టీచర్ జాబు ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. నార్లాపూర్ గ్రామం తాడ్వాయి మండల్ నుండి రైతు బరోస ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. నార్లాపూర్ గ్రామం తాడ్వాయి మండల్ నుండి రైతు బరోస ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. చుంచుపల్లి గ్రామం మంగపేట మండల్ నుండి సిసి రోడ్డు మంజురి చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. ఈ కార్యక్రమంలో ఏపీవో వసంతరావు, పాలనాధికారి ఎం.రాజ్ కుమార్ ఎస్ఓడి ఎం.సురేష్ బాబు, డిప్యూటీ తహసిల్దార్ ఏ.అనిల్, ఎస్.డి.సి.వై.కిషోర్ డిప్యూటి తహసిల్దార్ (ఆర్ఓఎఫ్ఆర్),కే.శిరీష్ కుమార్ టెక్నికల్ ఆఫీసర్, జెగన్ మోహన్ రెడ్డి ప్రిన్సిపాల్ ఆర్ ఐ టిఐ, మరియు సంబందిత అధికారులు గ్రీవెన్స్‌సెల్‌లో పాల్గొన్నారు.

## ఆదివాసి గిరిజనులకు బిజెపి ఇస్తున్న పథకాలను అమలు చేసే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలి



**ఏటూరునాగారం,జూన్23 (పీపుల్స్‌డైరీ)** పెసర గ్రామ సభల ద్వారా పథకాలను వివరించి ఆదివాసి గిరిజనులకు లబ్ధి చేకూర్చే విధంగా ఏర్పాటు చేయాలని గిరిజన మోర్చా ఆధ్వర్యంలో ఎటురు నాగారం పిఓకి వినతి పత్రం అందజేశారు. ఈరోజు భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా ఆధ్వర్యంలో ఎటునాగారం ఐటిడిఏలో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొని గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు గండేపల్లి సత్యం ఆధ్వర్యంలో ఐటీడీఏ పీవో కి ఆదివాసి గిరిజనుల సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి భారతీయ జనతా పార్టీ ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ మాట్లాడుతూ ఐటిడిఏలకు 80% శాతం నిధులు కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ గిరిజనులకు గిరిజనసమస్యలపై అభివృద్ధి ధ్యేయంగా తోడ్పడడానికి రాష్ట్రానికి నిధులు కేటాయిస్తే గిరిజనులకు అందనంత దూరంలో నిధులు ఉన్నాయిఅని అన్నారు.వేలకోట్లకుపైగా బిజెపి ప్రభుత్వం ఐటీడీఏలకు నిధులు ఇస్తున్నాయని అన్నారు కానీ ఆ నిధులను ఐటిడిఏ అధికారులు గిరిజన ఆదివాసులకు అందడంలో విఫలం అవుతున్నాయి. కేంద్రం ఇచ్చే పథకాలకు ఏజెన్సీ ప్రాంతాలలో కూడా కేంద్ర పథకాలు అమలు చేయలేకపోతున్నారని అన్నారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, డొమశీల పత్రం,ముద్రయోజన,కిసాన్‌క్రెడిట్‌కార్డులు ఇటువంటి 22 పథకాలకు పైగా గిరిజన ప్రాంతాలలో అమలు చేస్తున్న బీజేపీ ప్రభుత్వం వాటిని అమలు పరచడం లో అధికారులు విఫలమవుతున్నారని అన్నారు.ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్నఆదివాసి గిరిజనులకు పెస గ్రామసభల ద్వారా పథకాలను వివరించి ప్రజలకు లబ్ధి చేకూర్చే విధంగా అధికారులు పని చేయాలని కోరారు.ఏ పథకం ద్వారా గిరిజన ఆదివాసులకులబ్ధి జరుగుతున్న ఆ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. ఐటిడిఏ కార్యాలయం నుండి ప్రతి ఒక్క అధికారి బయటకువెళ్లి అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలకు లబ్ధి చేకూర్చే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు. ఎస్సీఎస్టీ సబ్ ప్లాన్ నిధులకు సంబంధించిన గ్రాంట్స్ ఆదివాసి గిరిజన గుడాలలో మాత్రమే ఖర్చులు చేయాలని డిమాండ్ చేశారు. విద్య వైద్యం ప్రతిఒక్క ఆదివాసి గిరిజనులకు అందేవిధంగా అధికారులు చొరవ తీసుకోవాలి అనికోరారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు వినుకోలు చక్రవర్తి గిరిజన మోర్చా జిల్లా నాయకులు మైపతి సంతోష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఔదార్యాన్ని చాటుకున్న రిటైర్డ్ ఉపాధ్యాయురాలు వరలక్ష్మి

**టెన్త్ పాసైన విద్యార్థులకు అందజేత**




**ఏటూరునాగారం జూన్ 23 ( పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసి రిటైర్డ్ అయిన ఉపాధ్యాయురాలు వరలక్ష్మితన ఔదార్యాన్ని చాటుకున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసి రిటైర్డ్ అయిన తాను ఎక్కువకాలం పనిచేసిన పాఠశాలలోని విద్యార్థులంతా తనవారే అనుకుని మనస్తత్వం కలిగిన వరలక్ష్మి విద్యార్థులను ప్రోత్సహించేందుకు ముందుకు రావడం గమనార్హం. తాను పనిచేసిన పాఠశాలలో పదవ తరగతిలో 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి నగదును ప్రకటించారు. ఇటీవల జరిగిన పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులై 500 పైగా మార్కులు సాధించిన 19 మందికి నగదు అందించారు.ఈ మేరకు స్థానిక సీఐ శ్రీనివాస్, ఎస్ఐ రాజకుమార్ లు విద్యార్థులకు ఈ నగదును సోమవారం అందజేశారు. ఇదిలా ఉండగా 19 మంది విద్యార్థుల్లో పాఠశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణులైన విద్యార్థుల కు రూ.6,000, రూ.5,000, రూ.4,000 చొప్పున అందించారు. అత్యధిక మార్కులు సాధించి ప్రథమ శ్రేణిలో నిలిచిన రామ హర్షిత్ కు రూ.6,000, ద్వితీయశ్రేణిలో ఉత్తీర్ణత సాధించిన జాడి రాధికకు 5,000, తృతీయ శ్రేణిలో ఎండీ జాస్మిన్‌కు 4,000 అందజేశారు. మిగతా 16 మందికి రూ.1000 చొప్పున అందించారు. ఈ సందర్భంగా సీఐ,ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యంలో చదువు కొని ముందుకు సాగాలని సూచించారు. పెద్ద మొత్తంలో విద్యార్థులకు నగదు అందజేసేందుకు ముందుకు వచ్చిన వరలక్ష్మి ఉపాధ్యాయురాలిని ఈ సందర్భంగా ప్రశంసించి ఆమె సేవలను కొనియాడారు. ఉపాధ్యాయురాలును ఆదర్శంగా తీసుకొని మరి కొంతమంది కూడా ముందుకు వచ్చి విద్యార్థులను ప్రోత్సహిస్తే భవిష్యత్తులో వారు మంచి మార్కులు సాధించడంతో పాటు ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగే అవకాశం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబశివరావు, వివేకానంద విద్యానికేతన్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెండ్యాల ప్రభాకర్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ డిగ్రీలో ప్రవేశాలకై దరఖాస్తుల ఆహ్వానం



**ఏటూరునాగారం,జూన్23 (పీపుల్స్‌డైరీ):** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు నోటిఫికిషన్ విడుదల అయిందని, ఇంటర్మీ డియట్ లేదా తస్స మాన అర్హతలు (ఓపెన్ ఇంటర్, రెండేళ్ల ఐటిఐ, పాలిటెక్నిక్ డిప్లమా) గలవారు కూడా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లో డిగ్రీ చేయడానికి అర్హులని తెలిపారు. ఏటూరునాగారం పరిసర ప్రాంత విద్యార్థులు ఈఅవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని, డిగ్రీలో బిఏ, బీకాం, బిఎస్సి, మొదలైన కోర్సుల్లో అడ్మిషన్లు ఉన్నాయని విద్యార్థులు వారికినచ్చిన సబ్జెక్టులను ఎంచుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో ఆగస్టు13 లోగా ఆన్లైన్లో అప్లై చేసుకోని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ బి రేణుక తెలిపారు. మరిన్నివివరాలకు ఈక్రిందినెంబర్లను 94913 17887, 8500178217,7093084347 సంప్రదించాలని తెలిపారు.

## ప్రజావాణిలో 21 ఫిర్యాదులు

**జిల్లా ఎస్.పి. . డి.వి. శ్రీనివాస రావు**



**మెదక్, జూన్ 23(పీపుల్స్ డైరీ) :** మెదక్‌జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లాఎస్.పి.డి.వి. శ్రీనివాసరావుప్రజావాణికార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను వినివాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్‌ల ఎస్ఐ, సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ,వారివారి సమస్య లు చట్ట ప్రకారం పరిష్కరించు కొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లాపోలీస్‌శాఖ పనిచేస్తుందని జిల్లాఎస్.పి.డి.వి. శ్రీనివాసరావు తెలియ జేశారు.ప్రజా సమస్యలుపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నాము అని తెలియజేశారు.

## పేకాటరాయుళ్ల పట్టివేత



**భీమదేవరపల్లి జూన్ 23 (పీపుల్స్ డైరీ) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం పేకాడుతున్న పలువురిని దాడి చేసి పట్టుకున్నట్లు ముల్కనూర్ పోలీసులు తెలిపారు.ఎస్సై సాయిబాబు తెలిపిన వివరాల ప్రకారం తమకు అందిన సమాచారం మేరకు మండలంలోని మల్లారం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న, మల్లారం గ్రామానికి చెందిన గూడెలు తిర్మల్ రెడ్డి,కలపర్తి రవీందర్, చిర్ర హనుమా రెడ్డి,గోపగాని సదానందం,భగవాన్ రెడ్డిలను ఎస్సై సాయిబాబు ఆధ్వర్యంలో పోలీసులు పట్టుకొని వారి వద్ద నుండి 5,250 రూపాయలు,రెండు సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకొని సీజ్ చేసి,వారిపై కేసు నమోదు చేశారు.

# మూల మలుపులే ప్రమాదాలకు ముఖ్య కారణం

**భయాందోళనలో వాహనాదారులు**
**ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోని ఆర్,బీ అధికారులు**
**రోడ్లకు ఇరువైపులా ఉన్న బొంత పొదలను తియ్యాలి**



**ఏటూరునాగారం జూన్ 23 (పీపుల్స్ డైరీ) :** కన్నాయిగూడెం, తుపాకులగూడెం నుంచి ఏటూరునాగారం వరకు ఉన్న ప్రధాన రహదారి ప్రమాదకరంగా మారిందని కన్నాయిగూడెం బీఆర్ఎస్ మండల యూత్ సీనియర్ నాయకులు దుర్గం రాజేష్ ఒక ప్రకటలో అన్నారు. కన్నాయిగూడెం మండలంగా ఏర్పాటు అయి సంవత్సరాలు గడుస్తున్నా కన్నాయిగూడెం మండలంలో అబివృద్ధి లేకపోవడంతో మండల పరిసర గ్రామాల ప్రజలు ఎలాంటి పనుల కోసమైనా సభ్ డివిజన్ ఏటూరునాగారం వెల్ల వలసి వస్తుంది. ఎంతటి ఎమర్జెన్సీ అయినా ఈ రహదారిపైనే వెళ్లాలి. ఈ ప్రధాన రహదారి వెంట ఇరువైపులా అన్నీ బొంత పొదలు కోకొల్లలుగా ఉన్నాయి. దారి మీదకు వచ్చి ఆ బొంతచెట్లు, తీగలు వాహనాదారులను ఇబ్బంది పెడుతున్నాయి. దీనికి తోడు ఈ రోడ్డు మొత్తం లెక్కలేనన్ని యూటర్న్ గా మూల మలుపులు ఉన్నాయి. వీటి వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు దగ్గరకు వచ్చే వరకు కనిపించడం లేదు. దీని వల్ల ఎప్పుడు ప్రమాదాలు సంభవిస్తాయేనని ప్రజలు భయపడుతున్నారు. ఈ ప్రధాన రహదారికి ఇరువైపులా దట్టమైన బొంత బొంతచెట్లు, ముళ్లపొదలు, పిచ్చిమొక్కలుపెరిగి ప్రయాణికులకు, పాదాచారుల కు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. అసలే ఈ మార్గంలో మూల మలుపులు ఎక్కువగా ఉండగా, దీనికి తోడు ఆ మూలమలుపుల వద్ద పెద్ద పెద్ద బొంత చెట్లు, పొదలు పెరిగి ఎదురుగా వచ్చే వాహనాలు కనబడకుండా చేస్తున్నాయి భయంతో రాత్రిపగలు తిరుగుతుంటాం బొంత పొదల కారణంగా ప్రయాణం ప్రమాదకరంగా మారుతుంది. ప్రమాదం పొంచి ఉన్న పొద్దున పూట జాగ్రత్తగా వెళుతున్నాం, రాత్రి సమయంలో ప్రాణం గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణిస్తున్నాం. మండలంలోని పలు గ్రామాల నుండి ప్రజలు జిల్లా,డివిజన్ కేంద్రాలకు వెళ్లాలంటే ఈ రహదారి గుండనే వెళ్లాలి. వివిధ రకాల అవసరాలు, బ్యాంకు పనులను, మార్కెట్, నిత్యావసర సరుకులు ఇతరత్రా పనుల కోసం ఏ వస్తువు కావాలన్నా ఈ రోడ్డు నుంచే ప్రజలు జిల్లా మరియు సబ్ డివిజన్ కేంద్రాలకే వెల్ల వలసి ఉంటుంది. రాత్రి సమయంలో మాత్రం పరిస్థితులు చాలా దారుణంగా ఉంటున్నాయి. రోజూ ఇదే రోడ్డులో వాహనాలు నడుపుకుంటూ బొంత పొదలు, పిచ్చిమొక్కలు రోడ్డుపైకి వస్తున్న చెట్ల కొమ్మల కారణంగా రాకపోకలు ప్రమాదకరంగా మారుతున్నాయని దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రయాణికులు వాపోతున్నారు. టూ విలర్ మీద సాధారణ వేగంతో వెళుతున్నప్పుడు కూడా చిన్న ప్రమాదం జరిగినా ప్రాణాలు నష్టపోయేంత ప్రమాదకరంగా మారింది. బొంత పొదలు తొలగిస్తే రాకపోకలు సురక్షితంగా ప్రజలు ప్రయాణాలు చేస్తారని అన్నారు. మండలంలో ఇలాంటి పరిస్థితులు చాలా గ్రామాల రహదారులకు ఉన్నాయి. వెంటనే అధికారులు గ్రామల్లోని అన్నిరోడ్ల మార్గాల్లో బొంత పొదలను, పిచ్చి మొక్కలను, ముళ్ల పొదలను తొలగించి ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుని ప్రయాణికులకు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చేయాలనీ కోరుతున్నారు. ఇప్పటికైనా ఆర్.అండ్‌బీ అధికారులు స్పందించి బొంత పొదలు, పిచ్చి మొక్కలు తొలగిస్తే కన్నాయిగూడెం ప్రజలకు, ఆటో కార్మికులకు, వాహనదారులకు లాభదాయకంగా ఉంటుంది లేదంటే భారీ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు.

## అభ్యాస స్కూల్‌లో అద్భుతమైన రోబోటిక్ ఈవెంట్ ఆవిష్కరణ

**రిటైర్డ్ డిఈఓ నన్నప్ప రాజు రామేశ్వర రాజు**



**వరంగల్,జూన్23 (పీపుల్స్ డైరీ) :** వరంగల్ నగర శంభునిపేటలో గల గణేష్ నగర్‌లో అభ్యాస స్కూల్‌లో అద్భుతాలు సృష్టించే రోబోటిక్ విద్యాఈవెంట్ ను పాఠశాల కరస్పాండెంట్ మీర్జా అఖిల్ ఉల్లా బెగ్ అధ్యక్షతనలో జరిగిన ఈవెంట్ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా విశ్రాంత జిల్లా విద్యా శాఖ అధికారి నన్నపరాజు రామేశ్వర రాజు హాజరై ఈవెంట్‌ను ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న సమాజానికి సరైన సమయంలో సరైన టెక్నాలజీ విద్యను అందించడం అభ్యాస స్కూల్ చేస్తున్న కృషిని అభినందించారు కేవలం పుస్తకాల విద్యనే కాక నిత్య జీవితం లో అవసరమైన విద్యను ప్రతి విద్యార్థికి అందించాలని కోరారు. అటువంటి విద్యను కేవలం ఒక అభ్యాస స్కూల్ చేస్తున్న కృషిని అభినందించారు. ఈ స్కూల్‌లో చదివిస్తున్న పేరెంట్స్ అదృష్ట వంతులు విద్యార్థులు ఏది కావాలన్న సమకూర్చే యంగ్ అండ్ డైనమిక్ డైరెక్టర్ ఉండడం విద్యార్థుల అదృష్టం అని అన్నారు సమాజానికి ఏం అవసరమో పాఠశాల స్థాయి నుండి అలవర్చుకోవడం ఎంతో అవసరమన్నారు. అభ్యాసలో ఏర్పాటు చేసే ప్రతి కార్యక్రమం విద్యార్థి అభివృద్ధి కోసం చేయడం అభినందనియం అని అన్నారు కరస్పాండెంట్ మీర్జా అఖిల్ ఉల్లాబెగ్ తమ సందేశంలో బెంగుళూరు తరహా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రథమంగా ఇక్కడ అభ్యాస స్కూల్‌లో ఈ ఈవెంటు ను ఆవిష్కరించడం సంతోషం గా ఉందని అన్నారు. ఈ రోబోటిక్ విద్యను విద్యార్థులు అవగాహన కల్పించి ఇయర్‌లో 50కి పైగా ఎక్సిబిట్స్ తాయారు చేయించడం అభ్యాస స్కూల్ లక్ష్యం అని అన్నారు. ట్రైనీ టీచర్స్ ద్వారా ఒక పాఠ్యాంశంగా ఏర్పాటు చేసి విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను సృజనాత్మకత ను వెలికి తీసి వారిని ఉన్నత స్థాయికి తీసుకొని వెళ్ళడమే అభ్యాస స్కూల్ యొక్క లక్ష్యం అని అన్నారు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రథమంగా ఏర్పాటు చేసిన ఏకైక స్కూల్ అభ్యాస స్కూల్‌అని సగర్వంగా చెప్పుకుంటున్నాను అని అన్నారు ఈవెంట్ ఆవిష్కరణలో పేరెంట్స్ కూడా పాల్గొని మా పిల్లలకు ఇంత త్వరగా ఇంత మంచి ఈవెంట్‌ను ఆవిష్కరించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ ఈవెంట్ ఆవిష్కరణ సందర్భంగా జాతీయ అవార్డు గ్రహీత కుమారి పి లక్ష్మీ స్నిగ్ధ ప్రదర్శించిన స్వాగత నృత్యం అందరినీ ముగ్దులను చేసింది. రోబోటిక్ టీమ్ సభ్యులు పాల్గొని రోబోటిక్ టెక్నాలజీ గురించి విద్యార్థులకు వివరించిన విధానం పలువురిని అబ్బుర పరిచింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మండల శిరీష కోల రాము ఉపాధ్యాయులు మహేష్ సంతోష్ రబ్బానీ ప్రియాంక రజినీ భారతి సృజన సౌమ్య సదానందం విద్యార్థులు గౌరవ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జూదం ఆడుతున్న వారిపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి..నిందితుల పట్టివేత

**జూదం, పేకాట, డ్రగ్స్‌పై మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి శ్రీనివాస రావు ప్రత్యేక ద్రుష్టి.**
**పీపుల్స్ డైరీ మెదక్ ప్రతినిధి జూన్ 23**



మెదక్ జిల్లా ఎస్పీ. డీ.వీ.శ్రీనివాస రావు ఆదేశాల మేరకు చేగుంట మండలలోని చిట్టొజిపల్లిలో బొమ్మ బోడుసు (జూదం) ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఈ రోజు టాస్కోర్స్ పోలీసులు రైడ్ నిర్వ హించారు.రైడ్ చేయగా బొమ్మ బోడుసు (జూదం) ఆడుతున్న 7 గురిని అదుపు లోకి తీసుకోవడం జరిగింది. ఆటలో పాల్గొన్న వారిపై కేసు నమోదు చేసి వారి వద్ద నుండి 44,225/- రూపాయల నగదు స్వాధీనం చేసుకొని చేగుంట పోలిస్ స్టేషన్ లో అప్పగించినట్లు టాస్క ఫోర్స్ ఇన్స్పెక్టర్ .డి.రాజా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...ముఖ్యంగా యువత ఇలాంటి ఆన్ లైన్ జూదం, క్రికెట్ బెట్టింగ్ లు ఆడుతూ అత్యాశకు పోయి జీవితాలు పాడుచేసుకోవద్దు, ఆర్థికంగా నష్ట పోవడంతో పాటు, కేసులు నమోదయ్యితే ఉద్యోగ అవకాశాలు, ఇతర అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని కాబట్టి ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకూడదని తెలియజేశారు. పేకాట, ఆన్‌లైన్ మట్కా,జూదం, క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడే వారి సమాచారం తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతాము అని జిల్లా ఎస్పీ తెలియచేశారు. ఈ టాస్క ఫోర్స్ ఇన్స్పెక్టర్.డి.రాజారెడ్డి పిసిలునాగరాజు,దత్తు, చిట్టిబాబు, సిహెచ్ .ప్రశాంత్, బి.ప్రశాంత్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## దశదినకర్మలో బీజేపీ నాయకుల నివాళులు



**హసన్‌పర్తి,జూన్23(పీపుల్స్‌డైరీ) :** హసన్ పర్తి భారతీయ జనతా పార్టీ నాయకులు వలుస రాజేంద్రం అమ్మ మణెమ్మ దశదినకర్మ సందర్భంగా పలువురు బీజేపీ నేతలు హాజరైనివాళులు అర్పించారు. మణెమ్మ చిత్రపతానికి పూలమాల వేసి, ఆమె ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమం లో మాజీఎమ్మెల్యే, బీజేపీరాష్ట్ర క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మార్తినేనిధర్మారావు, బీజేపీరాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 66వ డివిజన్‌కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, వరంగల్ పార్లమెంటు కన్వీనర్ తాళ్లపెల్లి కుమారస్వామి పాల్గొని వలుసరాజేంద్రంని పరామర్శించారు. మణెమ్మమృతిపైవారు తీవ్రసంతాపం వ్యక్తం చేశారు. ఇందులో బీజేపీకార్యకర్తలు,స్థానిక ప్రజానేతలు, బంధువులు, సన్నిహితులు పాల్గొన్నారు.

## బోనాల జాతరకు రావాలంటూ కొండా దంపతులకు ఆహ్వానం



**కరీమాబాద్,జూన్24(పీపుల్స్‌డైరీ) :** జులై నెల 6వ తేదీన కరీమాబాద్ కురుమకుల సంగం ఆధ్వర్యంలో నిర్వహించే తొలిఏకాదశి పర్వది నాన్ని పురస్కరించుకొని బీరన్న స్వామి బోనాల జాతరకు హాజరు కావాలం టూ దేవాదాయ, ధర్మాదాయ,అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, మురళిధర్‌రావు పటేల్ దంపతులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందచేశారు. అనంతరం ఏకాదశి పర్వదినం రోజున బోనాల జాతరను వివిధ ప్రాంతాలనుండి తిలకిం చేందుకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బందులు కలగకుండా పోలీస్ అధికారులకు సూచనలను చేయాలనిమాజీఎం.ఎల్.సి.కొండా మురళీదర్‌రావుకు ఆలయ కమిటీవిజ్ఞప్తి చేసారూ. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కోరే కృష్ణ, ఉపాధ్యక్షులు కాదారి కృష్ణ, ప్రధాన కార్యదర్శి మురికి రాజు, సహాయ కార్యదర్శి దయ్యాల సుధాకర్, కోశాధికారి నరిగే లక్ష్మణ్, ముఖ్యసలహాదారులు కంకాల మల్లేశం,మండల కొమురెల్లి,కోరే కుమారస్వామి, బండారి రాజేశ్వర్,ఆర్గనైజర్స్ పాల్గొన్నారు.

## డివిజన్‌లోని నూతన కాలనీలను అభివృద్ధి చేస్తా..



**కరీమాబాద్,జూన్24(పీపుల్స్‌డైరీ) :** వరంగల్ నగరంలోని 40వ డివిజన్లో నూతనంగా ఏర్పడ్డ పలు కాలనీళ్ళో మునిసిపల్ కార్పొరేషన్ సహాయ సహకారలతో అభివృద్ధి చేస్తానని కాలినీవాసులకు స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి తెలిపారు. త్వరలో డివిజన్ కు అభివృద్ధి పేరిట మంజూరయ్యే నిధులతో అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తానని కోర్పిరేటర్ రవి స్థానికులకు అభయమిచ్చారు. ఉర్సుప్రాంతంలోని ఉప్పరోనికుంటమంకీఫుడ్‌కోర్ట్ సమీపంలో నూతనంగా నిర్మించుకున్న గృహాలకు నాగపూరి సత్యనారాయణ కాలినీగా కార్పొరేటర్ ఆధ్వర్యంలో నామకరణం చేశారు. కార్యక్రమంలో నాగపూరీ రవిచంద్ర, బానోతుమోహన్, పొగాకురవి, గడ్డం యుగేందర్, వాసంరమేష్, నాగపూరీ నాగేష్, నాగపూరీకుమారస్వామి పాల్గొన్నారు.

# జీవితంలో విద్యార్థులకు ఫిట్‌నెస్ ముఖ్యం

**ఒలంపిక్ క్రీడలతో స్నేహం, సౌభ్రాతృత్వం,శాంతియుత, దృఢత్వం, మెరుగైన ప్రపంచాన్ని నిర్మించడం.**
**చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి**



**చేగుంట మెదక్ జూన్ 23(పీపుల్స్‌డైరీ)** మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో క్రీడాకోచ్ ఈ సందర్భంగా మాట్లాడు తూ ఒలంపిక్ క్రీడలు పూర్తి చరిత్ర తెలుసుకోవాలంటే పురాతన గ్రీస్ నుండి ఆధునిక కాలం వరకు వీటిని పరిశీలించవచ్చు పురాతన ఒలంపిక్ క్రీడలో క్రీస్తుపూర్వం ఎనిమిదో శతాబ్దం నుండి క్రీస్తుశకం నాలుగవ శతాబ్దం వరకు ఒలంపియాలో జ్యూస్ దేవతను గౌరవించడానికి జరిగాయి. ఆధునిక ఒలంపిక్ క్రీడలు 1896లో గ్రీస్ దేశంలోని ఏథెన్స్‌లో ప్రారంభమయ్యాయి. బారన్ పియరి ఢీకొబెర్టన్ చొరవతో జరిగాయి. పురాతన ఒలంపిక్ క్రీడలు గ్రీకు దేవత జ్యూస్ ను గౌరవించడానికి ఒలంపియాలో ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి జరిగే మతపరమైన పండుగలో భాగంగా జరిగేవి. మొదటి రికార్డు చేయబడిన క్రీడలు క్రీస్తుపూర్వం 1876లో జరిగాయి అయితే ఈ క్రీడలు కనీసం 500 సంవత్సరాల క్రితం ప్రారంభమ య్యాయని నమ్ముతారు. పురాతన ఒలంపిక్ క్రీడల్లో పరుగు పందెం, మల్లయుద్ధం, గుర్రపు స్వారి, కత్తి యుద్ధం క్రీడల్లో మొదట పోటీలు ఉండేవి. క్రీస్తు శకం 393లో రోమన్ చక్రవర్తి తియోడోస్ డోసియస్ వాటిని నిషేధించే వరకు క్రీడలు కొనసాగాయి. పురాతన ఒలంపిక్ క్రీడల నుండి ప్రేరణ పొందిన బారన్ పియరి ఢీకొబెర్టన్ 1894లో అంతర్జాతీయ ఒలంపిక్ కమిటీ ఐఒసిని స్థాపించారు. 1896లో గ్రీస్ దేశంలోని ఏథెన్స్‌లో మొదటి ఆధునికఒలంపిక్ క్రీడలు జరిగాయి. అప్పటినుండి ప్రతినాలుగు సంవత్సరాలకు ఒకసారి వేసవి ఒలంపిక్ క్రీడలు జరుగుతున్నాయి. 1924 నుండి శీతాకాలపు ఒలింపిక్ క్రీడలు కూడా ప్రారంభ మయ్యాయి. ఈ క్రీడలు ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి వేసవి ఒలంపిక్ క్రీడలకు ప్రత్యామ్నాయంగా జరుగుతాయి. ఒలంపిక్ ఉద్యమం యొక్క లక్ష్యం యువతను క్రీడల ద్వారా ఒలంపిక్ సిద్ధాంతానికి అనుగుణంగా శాంతియుత, మెరుగైన ప్రపంచాన్ని నిర్మించడానికి దోహదపడడం ప్రపంచంలోని వివిధ దేశాల నుండి అథ్లెట్లు ఒలంపిక్ క్రీడలలో పాల్గొంటారు. మరియు వారి దేశం కోసం పోటీ పడతారు ఒలంపిక్ క్రీడలు, క్రీడలు స్నేహం మరియు సౌభ్రాతృత్వం కోసం ఉద్దేశించినవని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి, చేగుంట మండలం ఏం,ఈ,ఓ నీరజ ఉమ్మడి మెదక్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ కరణం గణేష్ రవి కుమార్ ఐత పరంజ్యోతి,ఫిజికల్ డైరెక్టర్లు శారద, శంకర్, ప్రవీణ్,కరణం మల్లీశ్వరి, పీఈటీలు స్వామి, బాలరాజ్ యువతీ యువకులు క్రీడాకారులు క్రీడాకారిణులు ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు దాదాపు 500 మంది వరకు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**మంగపేట, జూన్ 23(పీపుల్స్‌డైరీ):** మండలంలోని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మామిడి గూడెం గ్రామంలో డాక్టర్ యమున ఆధ్వర్యంలో హెల్త్‌క్యాంపు నిర్వహించి జ్వరంతో బాధపడుతున్న వారికి రక్త నమోనాలనుసేకరించిపరీక్షలునిర్వహిం చి ఉచితంగా మందులను పంపిణీ చేయడంజరిగింది. గామ ప్రజలందరికీ వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత గురించి ఇంటి చుట్టూ చెత్త,చెదారం అలాగే నీటిని నిల్వ ఉంచకుండా చూడాలని కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించడం జరిగింది, ఈ కార్యక్రమంలో డాక్టర్ యమున,సీతమ్మ ఆశలు పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: ఎస్సై సురేష్

**మంగపేట,జూన్ 23(పీపుల్స్ డైరీ):** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో ఎస్ఐసురేష్ సమావేశమై యాంటీడ్రగ్స్అవగాహన కార్యక్రమం నిర్వహించారు జూనియర్ కాలేజ్‌లో మొక్కలు నాటి,విద్యార్థులకి డ్రగ్స్‌వలన నష్టాలని వివరించి, పోక్సోయాక్ట్ కేసులగురించివివరించడం జరిగినది. కార్య క్రమంలోశ్రీకాంత్, సిబ్బంది, జూనియర్‌కాలేజ్‌ప్రిన్సిపల్,సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## భూభారతి దరఖాస్తు గడువు పెంచాలి

**చిట్యాల, జూన్ 23(పీపుల్స్ డైరీ) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి దరఖాస్తు గడువు పెంచాలని అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ భూభారతి దరఖాస్తు గడువు పెంచాలని చాలామంది పేద రైతులు ఎలా దరఖాస్తు చేసుకోవాలో తెలియక ఇంకా అనేక మంది రైతులు దరఖాస్తు చేసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే నెల 15 వరకు దరఖాస్తు గడువును పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రైతులందరూ భూభారతి చట్టంపైఅవగాహన పెంచుకొనుటకు రెవిన్యూ గ్రామాల్లోనే కాకుండా ప్రతిగ్రామంలో శివారు పల్లెల్లో కూడా రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. భూభారతితో రైతుల సమస్యలు పరిష్కరించడమే కాకుండావారికి ప్రభుత్వం ఇస్తామన్నభూదార్‌కార్డులను కూడా ఇవ్వాలన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా పేదలకు లబ్ధి....ప్రణవ్

**హుజురాబాద్ జూన్ 23(పీపుల్స్ డైరీ)** సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా ఆపదలో ఉన్న పేదలకు లబ్ధి చేకూరుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం రోజున హుజరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలు, రెండు పట్టణాలకు సంబంధించిన 198 మంది లబ్ధిదారులకు 75,67,000/- లక్షల విలువచేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. హుజూరాబాద్ మండలం-31,హుజురాబాద్ పట్టణం-18,జమ్మికుంట మండలం-22,జమ్మికుంట పట్టణం-13,వీణవంక-39,ఇల్లందకుంట-21,కమలాపూర్-54.

## ప్రతి విద్యార్థి యాంటీ డ్రగ్ సోల్జర్‌గా పని చేయాలి

**గోవిందరావుపేట,జూన్23(పీపుల్స్‌డైరి)** ప్రతి విద్యార్థి యాంటీ డ్రగ్స్ సోల్జర్‌గా పని చేయాలని బసరా సీఐ జి రవీందర్ పిలుపునిచ్చారు. నార్కోటిక్స్ వారోత్సవాల సందర్భంగా యాంటి డ్రగ్స్ పోస్టర్లు రిలీజ్ చేసిన పసర సీఐ జి రవీందర్ పసర ఎస్సై.కమలాకర్ సోమవారం మాట్లాడుతూ...మాదకద్రవ్యాల దుర్వినియోగం-అక్రమ రవాణా అవగహన వారోత్సవాల సందర్భంగా డ్రగ్-రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న క్రమంలో మత్తు పదార్థాలనుఅరికట్టేందుకు ప్రజలు,యువత/విద్యార్థులు కలిసికట్టుగా ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు,పసర జడ్పీఎస్ఎస్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి జాగ్రత్త మాదక ద్రవ్యాలు.మీ జీవితాన్ని నాశనం చేస్తాయని హితవు పలికారు, మత్తు పదార్థాలకు స్వస్తి చెప్పండి అనే పోస్టర్లు ఆవిష్కరించారు,పస్రా జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానో పాధ్యా యులు ఏర్పాటు చేసిన ఐఏఎం, ఏఎన్‌టిఐ, దుర్గా సోల్జర్ అనే సెల్ఫీ పాయింట్ వద్ద సిఐ, ఎస్సై ఫోటోలు దిగినినాదం చేశారు. గంజాయి లాంటి మత్తుపదార్థాలకు సంబందించిన సమాచారాన్ని తెలంగాణ స్టేట్ యాంటీ నార్కొటిక్ బ్యూరో నెంబర్ 8712670086 కి లేదా 1906కి లేదా డయల్ 100లేదా మీపరిధిలో ఉన్నపోలీస్ వారికి సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుదని సిఐ తెలియజేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా పేదలకు లబ్ది ఒడితల ప్రణవ్



**వీణవంక,జూన్23(పీపుల్స్‌డైరీ)** మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన లబ్ధి దారులకు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారు లకు అందజేశారు. సింగిరెడ్డి పుల్లమ్మ పోతరవేన వనిత,దాసరపు సోనా,దాసరి మురళి, సింగిరెడ్డి హారిక ఈ కార్యక్రమంలో వీణవంక యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పోతరవేన సతీష్ కుమార్, సీనియర్ నాయకులు తిరుపతిరెడ్డి, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులు స్వీకరించాలని తాహసిల్దార్ కార్యాలయం ముందు రైతుల ఆందోళన

**భీమదేవరపల్లి జూన్ 23(పీపుల్స్ డైరీ):** రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తు చేసుకొని రైతులు తమ దరఖాస్తులను అధికారులు స్వీకరించాలని సోమవారం తహసిల్దార్ కార్యాలయం ముందు రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పచ్చునూరి కరుణాకర్ మాట్లాడుతూ జీవనోపాధి కోసం దూర ప్రాంతాల్లో ఉంటున్న చాలామంది రైతులకు సమాచారం తెలియక రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తు చేసుకోలేదన్నారు. అట్లాంటి రైతులు ఇప్పుడు తమ దరఖాస్తులు స్వీకరించాలని డిప్యూటీ తహసిల్దార్‌ను కోరగాతిరస్కరించారన్నారు. రైతులు ఆందోళనకు గురవుతున్నారన్నారు. రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తు చేసుకొని రైతులు తహసిల్దార్ కార్యాలయంలో నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చని రెవెన్యూ సదస్సులో అధికారులు చెప్పారని,కానీ ఇప్పుడు వారి దరఖాస్తులను తీసుకోకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. అట్లాంటి రైతుల దరఖాస్తులను అధికారులు స్వీకరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతులతో కలిసి ఆందోళన ఉధృతంచేసి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాడుగుల బాబు,రాజయ్య,గుగులోతు దీప, రమేష్,రంగు రాజయ్య, కొమురయ్య, జబ్బర్, బొల్లంపల్లి లక్ష్మి,రాకేష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నాగరాజును కలిసిన సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్



**హనుమకొండ,జూన్23(పీపుల్స్‌డైరీ) :** వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజును సోమవారం రోజున హనుమకొండలోని ఎమ్మెల్యే గృహములో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో కాంగ్రెస్ సేవాదళ్ ను విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలలో తీసుకెళ్లాలని బొచ్చు చందర్ కు సూచించారు. రానున్న స్థానిక ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిలను గెలిపించుటకు కృషిచేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిన్నాలగోనాద్,హనుమకొండనియోజవర్గకాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు తాళ్లపల్లి రాజు, కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా జనరల్ సెక్రెటరీ తాటికొండ ప్రసాద్, పరకాల ఎస్టీసెల్‌నియోజకవర్గం అధ్యక్షులుపాలకుర్తిశ్రీనివాస్,కాంగ్రెస్‌సేవాదళ్‌ఇన్స్ట్రక్టర్ పి.యాదగిరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కిష్టయ్య, కొక్కిరాలతిరుపతిరావు పాల్గొన్నారు.

## గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం విజయవంతం

**పేద ప్రజలకి మెరుగైన వైద్య సేవలు సలహాలు అందించడమే మా ట్రస్టు లక్ష్యం**

**చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గవ్వ వంశీధర్ రెడ్డి**



**కోహెడ, జూన్23,(పీపుల్స్ డైరీ) :** గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్టు మరియు కెల్విన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో కోహెడ మండల కేంద్రంలో కోహెడ జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరాన్ని వ్యవస్థాపక అధ్యక్షులు గవ్వ వంశీధర్ రెడ్డి గారు డాక్టర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గవ్వ వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ. పేద ప్రజలకి మెరుగైన వైద్య సేవలు అందించడము కోసమే ఈ వైద్య శిబిరం నిర్వహించామని ఈ వైద్య శిబిరంలో గుండె సంబంధిత వ్యాధి నిపుణులు ఎముకలు కీళ్ల వైద్య నిపుణులు జనరల్‌సర్జన్ దంతవైద్య నిపుణులు తదితరులు. పాల్గొని అవసరమైన వారికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించామని తెలిపారు గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గత పదకొండు సంవత్సరాలుగా అనేక రంగాల్లో ప్రత్యేకంగా విద్యవైద్య రంగాలలో సేవలు అందిస్తున్నామని భవిష్యత్తులో మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు హుస్నాబాద్ నియోజకవర్గం వ్యాప్తంగా అందిస్తామని గవ్వ వంశీధర్ రెడ్డి తెలిపారు.కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు గవ్వ కిషన్ రెడ్డి పలువురు డాక్టర్లు వైద్య సిబ్బంది నాయకులు ముంజశ్రీనివాస్‌గౌడ్, వేముల వీరస్వామి,అన్నాడి లక్ష్మారెడ్డి, కోనవేని బాలకిషన్, తిప్పరవేణి భాస్కర్,పోలవేణికుమారస్వామి,ఎండిఓవైస్ వేల్పులశంకర్,సైఫోదిన్ చల్ల శ్రీనివాస్‌రెడ్డి,నాగుఐలయ్య, పిడిశెట్టి రాజు, గడిపేసుజిత్,చిగురుసంజీవరెడ్డి పాల్గొన్నారు.

## శ్రీ పెద్దమ్మ తల్లి గుడి వద్ద మొక్కలు నాటిన 93-94 బూత్ అధ్యక్ష కార్యదర్శులు



**వీణవంక జూన్ 23( పీపుల్స్ డైరీ)** మండలంలోని మల్లారెడ్డి పల్లి గ్రామంలో 93-94 బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా శ్రీపెద్దమ్మతల్లి గుడి వద్ద మొక్కలు నాటడంజరిగింది. ఈ కార్యక్రమంలో 93వ బూత్ అధ్యక్షులు కర్రెనాని,కార్యదర్శి గోనెల పెద్దులు 94వ బూత్ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, కార్యదర్శి ఆర్షం శ్రీనివాస్, నిమ్మల రాయసమ్మయ్య, ఆర్షం సాయి, రాయనావేణితిరుపతి,కొలిపాక వేణు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే పేదల సొంతింటి కల నెరవేరుతుంది

**ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ**



**భీమదేవరపల్లి జూన్ 23( పీపుల్స్ డైరీ):** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే పేదల సొంతింటి కల నెరవేరుతుందని హుస్నాబాద్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గజ్జెల సురేష్ అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో ఇందిరమ్మళ్ల లబ్ధిదారుల గృహ నిర్మాణానికి ఇందిరమ్మ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు,స్థానిక నాయకులు భూమి పూజ చేశారు.వంగర గ్రామంలోని లబ్ధిదారులైన మాట్ల స్వప్న కు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా సోమవారం రోజున వారి ఇంటి నిర్మాణానికి ముగ్గు పోశారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో ఇల్లు లేని నిరుపేదలను ఎంపిక చేసి,నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోని పేదల సొంతింటి కల నెరవేరుతుందని, కాంగ్రెస్ పేదల కలను సాకారం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి పేదలపక్షపాతిగా నిలుస్తుందన్నారు.అర్హులైనప్రతిఒక్కరికిఇందిరమ్మ ఇల్లుప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రజాపాలన సాగుతుంద న్నారు, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, ఆరుగ్యారెంటీలను అమలు చేస్తూ ప్రజల్లో సంతోషాన్ని నింపడమే తమ ఆశయమని అన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వంగర గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గజ్జెల సురేష్,మాజీ సర్పంచ్ కండె రమేష్,అంబేడ్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్, హుస్నాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ మాట్లవెంకటస్వామి,ఎమ్మార్పీఎస్‌సీనియర్‌నాయకులురేణిగుంట్ల బిక్షపతి, కండె చక్రపాణి కొడముంజ మహేందర్,రాజు,మాజీవార్డు సభ్యులు గిన్నారపు కుమారస్వామి, గజ్జెల వెంకటస్వామి,గజ్జల ఆశయ్య, మాట్ల శ్రీనివాస్, మాట్ల ఎల్లయ్య,గజ్జెల ఐలయ్య,గజ్జల కుమారస్వామి, ఇల్లందుల రాజయ్య,వెంకటేశ్వర్లు, మాట్ల ఐలయ్య పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నేతలు**




**జమ్మికుంట, జూన్ 23(పీపుల్స్ డైరీ)** కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ఉద్యమకారులకు పేర్కొన్న హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు కోరారు. ఆదివారం స్థానిక జమ్మికుంట పట్టణ ప్రెస్‌క్లబ్‌లో ఫోరం నేతలు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కడి సంజీవరెడ్డి మాట్లాడుతూ.. ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఉద్యమకారుల హామీల అమలు సాధనకు ప్రెస్ మీట్ నిర్వహించినట్టు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను మాత్రమే గుర్తు చేస్తున్నట్టు స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు ఒక కమిటీని వేయాలనిసూచించారు. తద్వారా భావితరాలకు ఉద్యమ కారుల గురించితెలిసే అవకాశం ఉంటుందని వెల్లడించారు. సంక్షేమ కార్యక్రమాలలో ఉద్యమకారులకు 20 శాతంవాటా ఇవ్వాలని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అవకాశాలు ఇవ్వాలని అన్ని పార్టీలను అడిగారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కో కన్వీనర్ అన్నం ప్రవీణ్ మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17 లోపు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరు బాటలో నడిచిన ఉద్యమకారులను మరువద్దని విన్నవించారు. 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ ఉద్యమకారులకు ఇవ్వాలన్నారు. తాము కోరుతున్నవి ఆర్థికేతర అంశాలు మాత్రమేనని స్పష్టం చేశారు. ఉద్యమకారుల పక్షాన వారి సంక్షేమం కోసం ఉద్యమకారుల ఫోరం కొట్లాడుతుందని వెల్లడించారు. ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, జార?ండ్ తరహాలో పింఛన్లు ఇవ్వాలని చెప్పారు. ఉద్యమకారులను గుర్తించేందుకు తొలుత ఓ కమిటీని వేయాలన్నారు.వాసాల రామస్వామి మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కారు ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. 1969 తర్వాత మలిదశ ఉద్యమంలో ఉద్యమకారుల పాత్ర కీలకమైనదని వెల్లడించారు. ఆకుల రాజేందర్ మాట్లాడుతూ.. ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పింఛన్లు .. మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలు మాత్రమే అని, వాటిని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నట్టుగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి, రాష్ట్ర కో కన్వీనర్ అన్నం ప్రవీణ్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు ఆకుల రాజేందర్, మాజీ ఎంపీటీసీ వాసాల రామస్వామి, మండల టౌన్ అధ్యక్షులు పొట్లాల మల్లేష్, నారపల్లిఅంజన్న, కారింగుల రాజేందర్, బిజిగిరి శ్రీకాంత్,రామిడి సూర్య, ఇటుకల గణేష్, పచ్చిమట్ల భానుతదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో రిపోర్టర్ మృతి



**భీమదేవరపల్లి జూన్ 23 ( పీపుల్స్ డైరీ):** సిద్దిపేట – హనుమకొండ ప్రధాన రహదారిపై గట్లనర్సింగాపూర్ గ్రామం సమీపంలో బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి చెందిన ఘటన భీమదేవరపల్లి మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపిన వివరాల ప్రకారం ఎల్కతుర్తి మండలం జగన్నాథపురం గ్రామానికి చెందిన చిర్ర సుదర్శన్ స్థానికంగా ఆర్ఎంపి వైద్యుడిగా పనిచేస్తున్నారు.దీంతో పాటు కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణంలో ఒకదినపత్రికలో రిపోర్టర్‌గా పనిచేస్తున్నారు.ఆదివారం హుస్నాబాద్ పట్టణంలో ఒకఫంక్షన్‌కి వెళ్లిరాత్రితిరిగి వస్తుండగా బైక్ అదుపుతప్పి కింద పడగా తలకు తీవ్రగాయాలయ్యి అక్కడికక్కడే మృతి చెందారు.సమాచారాన్ని తెలుసుకున్న ఎస్సై సాయిబాబు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.మృతదేహానికి పంచనామ నిర్వహించి పోస్టుమార్టంనిమిత్తరుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య,కొడుకు,కూతురు ఉన్నారు.మృతుడి కుమారుడు విజయ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సాయిబాబు తెలిపారు. గురయ్యారు. చేసుకున్నారు. అనుమానస్పద స్థితిలో రిపోర్టర్‌మృతి చెందిన ఘటన భీమ దేవరపల్లి మండలంలో సోమవారం చోటుచేసుకుంది.హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామ శివారులోని కాలువలో జగన్నాథ్ పూర్ గ్రామానికి చెందిన చిర్ర సుదర్శన్ అనుమాదాస్పద స్థితిలో మృతి చెందారు. స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న ముల్కనూర్ ఎస్సై సాయిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బీసీలకు స్థానిక సంస్థల రిజర్వేషన్ 42% పెంచిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలి

**బత్తుల లక్ష్మీనారాయణ బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు**

**సైదాపూర్,జూన్ 23(పీపుల్స్‌డైరీ)** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు బత్తుల లక్ష్మీనారాయణ యూత్ నాయకులు మాదం స్వామి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీలకు స్థానిక సంస్థ 42 శాతం రిజర్వేషన్ అమలు తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని ఆయన కోరారు బీసీలకు 42 శాతం స్థానిక సంస్థలు రిజర్వేషన్ పక్క అమలు చేయాలని దామాషా ప్రకారంగా రిజర్వేషన్లు అమలు చేయాలని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. మేమెంతో మా వాటా అంతా ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలోబీసీల రిజర్వేషన్ శాతాన్ని 42% అసెంబ్లీలో తీర్మానం చేయడం శుభ పరిణామం అని ఆచరణలో మాత్రం రిజర్వేషన్ నిర్లక్ష్యం చేస్తే గుణపాఠం తప్పదని ఆయన అన్నారు కేంద్ర ప్రభుత్వంతో పోరాడి 9 షెడ్యూల్లో చేర్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని ఆయన అన్నారు బీసీకుల సంఘనాయకులు అధికసంఖ్యలోరావాలని ఆయన పిలుపు నిచ్చారు లేదంటే బీసీలమంతా ఏకమై గ్రామ గ్రామాన ఉద్యమం చేపడతామని ఆయనే పేర్కొన్నారు తెలంగాణరాష్ట్రంలో 90 శాతం ఉన్న వెనుకబడి వర్గాలు రాజ్యాధికార స్థానంలో వారి స్థానం ఎక్కడ ఉందిఆయనేప్రశ్నించారుఉద్యమాలద్వారానేహక్కుల సాధించుకోవడం జరుగుతుందని పోరాటానికి బీసీలందరం ఐక్యతతో ముందుకు వెళ్తామని బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దాత నోటుబుక్కుల వితరణ

**హుజురాబాద్ జూన్ 23(పీపుల్స్ డైరీ):** మండలం శాలపల్లి ఇందిరానగర్ కు చెందిన చిన్నక్క మల్లారెడ్డి తన తండ్రి చిన్నక్క పాపిరెడ్డి జ్ఞాపకార్థం శాలపల్లి ఇంద్ర నగర్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థులకు నోటుబుక్స్ అందజేసి ఉదారత చాటుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఒక్కొక్కరికి 6 నోట్ బుక్స్ మరియు ప్రతి విద్యార్థికి స్టూడెంట్ డైరీ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలను బాగా చదివి క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే ఎన్నో లాభాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాలపల్లి పద్మశాలి సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు వీరమేష్, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కౌశిక్ నీ స్వంత గ్రామంలో చేసిన అభివృద్ధి ఏంటి?

**ఎమ్మెల్సీగానైనా నువ్వు చేసిన అభివృద్ధి ఏది..కాంగ్రెస్ యువనేత ప్రశాంత్ పటేల్ ఫైర్**

**వీణవంక జూన్ 23( పీపుల్స్ డైరీ)** హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన స్వంత గ్రామమైన వీణవంకలో చేసిన అభివృద్ధి ఎక్కడ? అని కాంగ్రెస్ యువ నాయకుడు ప్రశాంత్ పటేల్ మద్దుల ప్రశ్నించారు. కనీసంగా సొంత ఉరును కూడ కౌశిక్ అభివృద్ధి చేయలేదని పేర్కొన్నారు.ఎమ్మెల్సీగా సుమారు రెండేళ్లు ఉన్న, ఎమ్మెల్యేగా ఏడాది దాటుతున్నా నియోజకవర్గ అభివృద్ధిపై కనీస పట్టింపు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్ చార్జి ప్రణవ్ ను విమర్శించడానికి బీఆర్ఎస్ నాయకులకు నైతిక అర్హత లేదని స్పష్టం చేశారు. కౌశిక్ రెడ్డి రూ.1000 కోట్లు అని చెప్పి కనీసంగా నియోజకవర్గంలో పట్టించుకో కుండా. విదేశీ పర్యటనలు చేస్తూ కాలాన్ని వెల్లదీస్తున్నారని విమర్శించారు. నిత్యం ప్రజాక్షేత్రంలో ఉండే జననేత ప్రణవ్ బాబు అని వెల్లడించారు. ఎమ్మెల్సీగా ఉండే సైతం హుజురాబాద్ నియోజకవర్గానికి పైసా పనిచేయని నాయకుడు కౌశిక్ రెడ్డి అని విమర్శించారు. తన సొంత మండలం అయిన వీణవంకలో డబుల్" బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులకు అందించాలనే సోయి లేని నేత ఎమ్మెల్యే అని ప్రశాంత్ విమర్శించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు శిథిలావస్థకు చేరుకుంటున్న. స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కి కనీస పట్టింపు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్ చార్జి ప్రణవ్. ప్రజా క్షేత్రంలో చేస్తున్న పనుల గురించి జనం అందరికీ తెలుసని వెల్లడించారు. ప్రణవ్ బాబు తాతల కాలం నుంచి ప్రజాక్షేత్రంలో నే ఉండి ప్రజా సేవ చేస్తున్నారని స్పష్టం చేశారు. ప్రస్తుత హుజురాబాద్ ఎమ్మెల్యేకు రాజీనామా చేసి మరోసారి గెలిచే దమ్ముందా? అని సవాల్ విసిరారు. ప్రజాక్షేత్రంలో ప్రజల కోసం చేసిన పనులు ఏమిటో కౌశిక్ రెడ్డి చెప్పాలని వారు అడిగారు. స్థానిక ఎమ్మెల్యే పనితీరుపై ప్రజాక్షేత్రంలో చర్చకు కాంగ్రెస్ నాయకులు అయిన తాము సిద్ధమని స్పష్టం చేశారు. ప్రణవ్ కనీసంగా వార్డు మెంబర్ గా గెలవలేదని గులాబీ పార్టీ నాయకులు విమర్శిస్తున్నారని, కానీ, ఆయన తాతల కాలం నుంచి రాజకీయం ఆ కుటుంబం నుంచి కొనసాగుతున్నదని, ఆ సంగతి గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. మరోసారి తమ జననేత ప్రణవ్ జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## ఘనంగా భారతీయ జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు



**అక్కన్నపేట,జూన్ 23,( పీపుల్స్ డైరీ):** మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి నేతృత్వంలో చడాక్టర్ చశ్యామ చప్రసాద్ చముఖర్జీ చబలిదాన్ చదివాస్ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన బిజెపి నాయకులు ఈ సందర్భంగా రామంచ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఆధునిక భారతదేశపు గొప్ప జాతీయ వాది రాజనీతిజ్ఞుడు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ని ఆయన 33 సంవత్సరాల పిన్నవయసులో కలకత్తా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా బాధ్యతలు నిర్వర్తించారని ఆయన 1944.లో హిందూ మహాసభ అధ్యక్షుడయ్యారని ఆయన 1951 అక్టోబర్ 21.న. భారతీయ జన సంఘ పార్టీని ఏర్పాటు చేసి అధ్యక్షుడు అయ్యారని జమ్మూ కాశ్మీర్ విలీనం కోసం అవిశ్రాంత పోరాటం చేశారని 1953 జూన్ 23.న డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అనుమానాస్పద పరిస్థితుల్లో జైల్లోనే మరణించారని ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి చెరుకు సంపత్,సిద్దిపేట జిల్లా ఎస్టీమోర్చా మాజీఅధ్యక్షులు సునావత్ మోహన్ నాయక్, గూగులోతు తిరుపతి నాయక్, మాజీ సర్పంచులు,మాలోత్ రాజు,భానోత్ రవీందర్, లింగాల ఎల్లయ్య, జంగాపల్లి శ్రీనివాస్,ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు లావుడియా రైనా, జీల కనకయ్య,మిట్టపల్లి సత్యనారాయణ, పాల్గొని నివాళులర్పించినారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం



**జమ్మికుంట,జూన్23(పీపుల్స్‌డైరీ)** జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల వజ్రమ్మ ఇటీవల అనారోగ్యంతో హైదరాబాదులో మృతి చెందగా సోమవారం జమ్మి కుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మడిపల్లి గ్రామంలోని మృతురాలు అంబాల వజ్రమ్మ కుటుంబాన్ని పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మృతురాలి భర్త అంబాల రాజయ్య కుమారులు అంబాల కిరణ్ కుమార్ అంబాల నరేష్ కుమార్ లను మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ అంబాల వజ్రమ్మ మృతి వారి కుటుంబానికి తీరని లోటని అంబాల వజ్రమ్మ ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ఆశీర్వాదం ఎల్లవేళలా వారి కుటుంబానికి ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో నగరం గ్రామ శాఖ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చెరుకు సంపత్ అంబాల రాజు అంబాల చంద్రయ్య శనిగరపు రవీందర్ రాం సురేష్ సిరిసిల్ల కిషన్ కొలుగూరి చిన్న కల్వల శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## మేఘన వుమెన్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 'న్యూట్రిషన్ కిట్' పంపిణీ



**భీమదేవరపల్లి జూన్ 23( పీపుల్స్ డైరీ):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ బాధితులకు సోమవారం మేఘన ఉమెన్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కన్వీనర్ సుహాసిని పోషకాలతోకూడినఆహారకిట్‌ను అందించారు. అలాగే ఒక్కొక్కరికి రూ.1000 నగదు అందించారు.గత కొన్ని నెలలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న రంగయ్యపల్లి కాశ కాలనీకి చెందిన షేక్ ఇమామ్ కు చికిత్స నిమిత్తం రూ.10000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా పిహెచ్‌సి సిబ్బంది ఆమెకు అభినందనలు తెలియజేశారు.ఈసందర్భంగా డాక్టర్‌రెహ్మాన్ మాట్లాడుతూ' 'పోషకాహారంతో పాటు మందులు క్రమంగా వాడితే టిబివ్యాధిని పూర్తిగా జయించవచ్చు" అని తెలిపారు.టీబీ రహిత సమాజం కొరకు అందరూ ముందుకు రావాలి అని చెప్పారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రుబీనా,డాక్టర్ రెహమాన్,మేఘన ఉమెన్స్ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ సుహాసిని, ఏఎన్ఎం స్వరూప,ఆశా కార్యకర్త కండె సునీత,జ్యోతి పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి



**భీమదేవరపల్లి,జూన్22(పీపుల్స్‌డైరీ) :** హనుమకొండజిల్లా భీమదేవరపల్లి మండలం వర్షాకాలం ప్రారంభమవుతున్న సందర్భంగా సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ రుబీనా విద్యార్తినులకు సూచించారు. సోమవారం వంగర గ్రామంలోని డాక్టర్ పివి రంగారావు బాలికల గురుకుల పాఠశాల,గట్ల నర్సింగపూర్ ఉన్నత పాఠశాలలో సీజనల్ వ్యాధిలో పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.పరిశుభ్రమైన నీటిని, ఆహారాన్ని తీసుకోవాలన్నారు. విద్యార్థులు అనారోగ్యానికి గురైతే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడిని సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ రుబీనా,అధ్యాపక బృందం, ఆశా కార్యకర్త కండె సునీత,విద్యార్థినులు పాల్గొన్నారు.

పీపుల్స్ డైరీ
కరీంనగర్
మంగళవారం, 24 జూన్ 2025
సంపుటి : 15, సంచిక : 51



# మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణంపై కలెక్టర్ సమీక్ష





**ఖమ్మం, జూన్ 23 (పీపుల్స్ డైరీ) :** మున్నేరు నది కిరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రణాళికాబద్ధంగా చేపట్టి, నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి తో కలిసి మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల, భూ సేకరణ పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. గత సంవత్సరం వచ్చిన వరద, మున్నేరు నదికి ఇరువైపులా నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతి, రిటైనింగ్ వాల్ కొరకు భూసేకరణ, భూ నిర్వాసితులకు ఇచ్చే ప్రభుత్వ స్థలం వివరాలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడు తూ... మున్నేరు నదికి ఇరువైపులా ఎనిమిదిన్నర కిలో మీటర్ల చొప్పున మొత్తం 17 కిలో మీటర్లు రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టాల్సి ఉందని, వీటీ కోసం మొత్తం 245 ఎకరాల భూమి అవసరమని, ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉన్న భూమిలో 5 కిలోమీటర్ల మేర పనులు జరుగుతున్నాయని అన్నారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన 138 ఎకరాల పట్టా భూమి సేకరణ చేయాలని నిర్ణయించామని అన్నారు. అనంతరం సీతారామ ఎత్తిపోతల పథకం డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణం పనులకు, సింగరేణి, జాతీయ రహదారుల నిర్మాణం అవసరమైన భూ సేకరణపై సంబంధిత అధికారులతో కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్ గౌడ్, నేషనల్ హై వే పిడి రామాంజనేయ రెడ్డి, మేనేజర్ దివ్య, ఇర్రిగేషన్ డిఇ రమేష్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సింధూర్ మెరుపులకు పాకిస్థాన్ విలవిల...

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.

**కూకట్‌పల్లి, జూన్ 23 (పీపుల్స్ డైరీ) :** కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడలో,భారత వాయుసేనలో ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొని తిరిగి తన స్వగృహానికి చేరుకున్న సార్జెంట్ రాపోలు సుఖదేవ్ శరణ్ సైనికుడుగా క్రియాశీలక పాత్ర పోషినందుకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం హాజరై సార్జెంట్ రాపోలు సుఖదేవ్ శరణ్, వారి కుటుంబ సభ్యులను అభినదించి సన్మానించారు. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ, రాపోలు శ్రీనివాస్ భాగ్య దంపతుల ప్రధమ పుత్రుడు సార్జెంట్ రాపోలు సుఖదేవ్ శరణ్ సైన్యంలో పని చేస్తూ, భారత వాయుసేనలో ఆపరేషన్ సిందూర్‌లో రాపోలు సుఖదేవ్ ధైర్య సాహసాలను మరవలేమని అన్నారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పుష్పా రెడ్డి,బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, పులి శ్రీకాంత్ పటేల్, పులి శివ కుమార్ గౌడ్,శ్రీకాంత్ గౌడ్,సదా గౌడ్,రవి గౌడ్, మధుమోహన్,హేమంత్, మధుమోహన్,జిల్లా శివ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ శేఖర్ గజానంద్, సోను, సత్తి గౌడ్,ప్రశాంత్, శ్రీనివాస్,ఆర్ఎం.సురేష్, మనోజ్, రవి ముదిరాజ్, అనిల్,సత్య పాల్, తుకారం,రవి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక కాలనీ పెద్దలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రైతు భరోసా సంబరాలు పెద్దఎత్తున నిర్వహించాలి

### సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్



**కరకగూడెం, జూన్ 23 (పీపుల్స్ డైరీ) :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది రోజుల్లో 9000 కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేసి ఒక కోటీ 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా నిధులు రేపటికి 100% పూర్తి అవుతున్న సందర్భంగా మండల కేంద్రంలో రైతు భరోసా సంబరాలు పెద్ద ఎత్తున చేపట్టనున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరూ సకాలంలో హాజరై విజయవంతం చేయాల్సిందిగా ఇక్బాల్ హుస్సేన్ ఒక ప్రకటనలో కోరారు.

## డ్రగ్స్ నిర్మూలన అందరి సామాజిక బాధ్యత

### మెదక్ జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు



**మెదక్ ప్రతినిధి, జూన్ 23 (పీపుల్స్ డైరీ) :** అంతర్జాతీయ యాంటి డ్రగ్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా జిల్లలో వివిధ పాఠశాల లో విద్యార్థిని,విద్యార్థులతో కలసి మొక్కలు నాటి మాదక ద్రవ్యాలు వినియోగ వలన కలిగే ఆరోగ్య ప్రభావాలు, ఆర్థిక,సామాజిక దుష్పరిణామాలపై అవగాహన సీఐలు, ఎసైలు అవగాహనా కల్పించారు. డ్రగ్స్ వల్ల సమాజంలో యువ శక్తి విచ్ఛిన్నం అవుతుంది. డ్రగ్స్ మత్తులో దాడులు, నేరాలు పెరుగుతున్నాయి అని అన్నారు, పోలీసు శాఖ డ్రగ్స్ నిర్మూలనలో పని చేస్తుంది, పౌరులు, ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలి అని అన్నారు. యువత, విద్యార్థులు దేశ సంపద, దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉన్నది కావున విద్యార్థుల్లో, యువతలో మార్పు రావాలి, డ్రగ్స్ నిర్మూలన కోసం బాధ్యతగా ఉండాలి అని కోరారు. డ్రగ్స్ వినియోగం వల్ల శరీరంలో శక్తి తగ్గుతుంది, మంచి భవిష్యత్తును కోల్పోతారు అని అన్నారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి : సీపీ



**ఖమ్మం, జూన్ 23 (పీపుల్స్ డైరీ) :** యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కారించుకొని నగరంలోని రిక్కబజార్ విద్యార్థులకు నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ ముఖ్యతిదిగా పాల్గొని స్కూల్ అవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... సరదా కోసం మొదలైన అలవాటు.. మత్తులోకి నెడుతోందని, గతంలో సిగరెట్, మద్యంతో సరిపెట్టుకునే యువత.. ఇప్పుడు నిషా కోసం గంజాయి, మాదకద్రవ్యా ల బారినపడి మత్తుకు బానిసలవుతున్నారని అన్నారు. సమాజంలోని మాదకద్రవ్యాల ముప్పును అంతం చేసే లక్ష్యంలో యువత భాగస్వామ్యం కావాలని అన్నారు. ఎవరైనా చెడు వ్యసనాలకి మారినట్లయితే తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్ బ్యూరో (టిజిఏఎన్బి) టోల్ ఫ్రీ నెంబర్ 1908, డయల్ 100 కానీ మీకు దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఖమ్మం ఏసిపి రమణమూర్తి, టూ టౌన్ సీఐ బాలకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విశాంత మండల విద్యాశాఖ అధికారి శైలజ లక్ష్మీ, పాఠశాల ఉపాధ్యాయులు కట్టా శేఖర్ రావు, సుజాత, ఉమాదేవి, తదితరులున్నారు.

## మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించాలి

### సిఐ భానుప్రకాష్

**ఖమ్మం, జూన్ 23 (పీపుల్స్ డైరీ) :** అంతర్జాతీయ మాదక ద్రవ్యం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఖమ్మం అర్బన్ పోలీసుల ఆధ్వర్యంలో ఇన్స్‌పెక్టర్ భానుప్రకాశ్ టేకులపల్లి లోని డైట్ కాలేజ్ లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఇన్స్‌పెక్టర్ మాట్లాడుతూ... మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో భాగంగా యువత, విద్యార్థులు భాగస్వామ్యం కావాలని అన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు నమ్మకంతో ఇచ్చిన స్వేచ్ఛను విద్యార్థులు దుర్వినియోగం చేసుకోకుండా ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయాలని అన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోకూడదని ప్లకార్డులు ప్రదర్శించారు. నాటిన ప్రతి మొక్కను రక్షించి భావితరాలకు బాసటగా నిలవాలని సూచించారు.

## సాగునీటి వాటాకై అందరూ కలిసికట్టుగా పోరాడాలి : రామాకాంతరెడ్డి



**పెద్దకడుబూరు, జూన్ 23 (పీపుల్స్ డైరీ) :** సాగు నీటి వాటా కోసం అందరూ కలిసికట్టుగా పోరాడాలి అని డిస్ట్రిబ్యూటర్ 4 చైర్మన్ నరవరమాకంతరెడ్డి అన్నారు. సోమవారం అదోని లోపిసి అండ్ డిసిమెంబర్లుతో సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ఖరీఫ్ రబీకి రెండు పంటలకు నీటి వాటా కోసం అందరూ కలిసికట్టుగా పోరాడాలని అంతేకాకుండా గేట్లు మరమ్మత ులు పేరుతో జనవరి వరకు నీళ్లు వదలుతామని ఇరిగేషన్ అధికారులు మాట్లాడడం సరికాదని ఆయన అన్నారు. అలాగే మార్చి నెల ఆఖరి సాగునీరు ఇచ్చేవిధంగా తీర్మానం చేయాలని. అలాగే ఇరిగేషన్ శాఖ అధికారులు పనితీరు కూడా మెరుగు పరుచుకోవాలని ఆయన ఇరిగేషన్ అధికారులు. సిబ్బందికి సూచించారు.

## మొక్కలు, నీటి సంరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి : కలెక్టర్



**రంగారెడ్డి, జూన్ 23 (పీపుల్స్ డైరీ) :** మొక్కలు నాటడం, నీటి సంరక్షణ వ్యర్థాలు వేరు చేసే అలవాట్లపై విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ పోటీ పోస్టర్‌ను కలెక్టర్ నారాయణరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1వ తరగతి నుండి పరిశోధన విద్యార్థుల వరకు ఐదు విభాగాలలో పోటీలు నిర్వహించబడుతుందని అన్నారు. హిందీ, ఇంగ్లిష్, మరిన్ని భాషలలో క్విజ్ లభ్యం అవుతుందన్నారు. రిజిస్ట్రేషన్ ఫీజు లేదు, ఉచితంగానే నమోదు చేసుకోవాలి.మొక్క,నాటుతున్న నీరు సేవచేస్తున్న లేదా వ్యర్థాలను వేరు చేస్తున్న సెల్ఫీ లను అప్లోడ్ చేయాల్సి ఉంటుందని అన్నారు.

## అభివృద్ధి నిధులు మంజూరు చేయాలని వినతి

### కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీనివాస్ రెడ్డి



**చేగుంట, జూన్ 23 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు,ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖని సోమవారం సచివాలయంలో దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి నిధుల మంజూరు కోసం దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సిహెచ్.శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. ఇందుకు మంత్రులు సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, సిద్దిపేట ఇన్చార్జి పూజల హరికృష్ణ. దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్) దుబ్బాక నియోజకవర్గం ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి.సీనియర్ నాయకులు చిలివేరి రాంరెడ్డి. సోలిపేట ప్రసాద్ రెడ్డి.కోమటిరెడ్డి పద్మా రెడ్డి పాల్గొన్నారు.

## ప్రమాదం జరిగితేనే పట్టించుకుంటారా?

### సంవత్సర కాలంగా మరమ్మతులు చేపట్టని అధికారులు



**కరకగూడెం, జూన్ 23 (పీపుల్స్ డైరీ) :** రహదారి లో ప్రమాదం పొంచి ఉంది రోడ్డు పై ఉన్న కాల్వర్టు కుంగి పోయింది. సైడ్ ప్రమాదకరంగా మారి ప్రయాణనికి ఇబ్బందికరంగా మారుతుంది. నిత్యం వేలాది మంది ప్రయాణించే రోడ్డు పై అధికారులు కనీసం ప్రమాద సూచిక బోర్డు కూడా పెట్టకపోవడం తో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. ఏదైనా ప్రమాదం జరిగితే కానీ అధికారులు మొద్దు నిద్ర వీడేలా లేరు. కరకగూడెం మండలం సమత్ భట్టుపల్లి గ్రామానికి చెందిన బూడిద వాగు గత సంవత్సరంలో కురిసిన వర్షాలకు బూడిద వాగు పై నిర్మించిన కాల్వర్టు సగం కూలి పోయింది. కూలిన కాల్వర్టు కింద భాగం లో 10 అడుగుల లోతు బూడిద వాగు ఉంటుంది. ప్రమాదవశాత్తు వాహనాలు కాల్వర్టులో పడిపోతే అంతే సంగతి.ఇప్పటికైనా పంచాయతీ రాజ్ శాఖ అధికారులు స్పందించి సత్వరమే కల్వర్టు నిర్మించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలిసిన అవసరం ఎంతైనా ఉందని స్థానిక గిరిజన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వచ్చే వర్షాకాలంలో ఈ కల్వర్టు మిగిలిన భాగం కూలిపోయే ప్రమాదం ఉంది.

### భట్టుపల్లి గ్రామస్తుడు భాస్కర్ మాటల్లో...

భట్టుపల్లి గ్రామానికి చెందిన ఓర్సు భాస్కర్ మాట్లాడుతూ కరకగూడెం మండలం సమత్ భట్టుపల్లి ప్రాంతం మీదుగా నిత్యం వరంగల్ , హైద్రాబాద్ వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటారు. వచ్చే వర్షాకాలం లో మరింత ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని,సంబంధిత అధికారులు స్పందించి వెంటనే మారమ్మతులు చేయాలనీ లేదా నూతన కాల్వర్టు నిర్మించాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..

## ప్రారంభోత్సవాల్లో ప్రొటోకాల్ రగడ

### అధికారులపై చర్యలు తీసుకోవాలి.....

**కుత్బుళ్లపూర్, జూన్ 23 (పీపుల్స్ డైరీ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల్లో ప్రోటోకాల్‌కు తిలోదకాలిస్తున్న ఘటనలు విచారకరం. ప్రజలతో నేరుగా సంబంధమున్న ప్రజాప్రతినిధులను పక్కనబెట్టి,అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకులు అధికారుల సహకారంతో,స్వయంగా ప్రారంభోత్సవాలు నిర్వహించడం ప్రజాస్వామ్య వ్యవస్థను,దెబ్బతీసే చర్యగా మేము ఖండిస్తున్నాం అని,ప్రజలే ఎన్నుకున్న ప్రజాప్రతినిధులను అవమానించటం,తీవ్రంగా ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా నిజాంపేట్, గాజులరామరం కమిషనర్లు సహా సంబంధిత అధికారులపై, విచారణ జరిపి తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు మున్సిపల్ చట్టం ప్రోటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిధు లు, అధికారులు సమిష్టిగా నిర్వహించే విధంగా, స్పష్టమైన ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.ప్రజాస్వామ్య పద్ధతుల్లో నమ్మకం ఉన్న ప్రతి పౌరుడి ఆవేదన అని, ఈ విధంగా ప్రోటోకాల్ లేకుండా, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జులు,నాయకుల పనుల ప్రారంభోత్సవాలపై జిల్లా అడిషనల్ కలెక్టర్ కు, ఆకుల సతీష్ బృందం తరపున అధికారికంగా ఫిర్యాదు చేయడమే కాకుండా, నిజాంపేట్ మరియు దుండిగల్,కొంపల్లి జిహెచ్ఎంసి కమిషనర్లకు, ప్రోటోకాల్ ప్రకారం పనుల ప్రారంభోత్సవాలు జరిగే లాగా చూడాలని ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, ఈశ్వర్ రెడ్డి, చందు,పిబి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## అమీర్ మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు



**కారేపల్లి, జూన్ 23 (పీపుల్స్ డైరీ) :** కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన సిపిఐ నాయకులు ఎస్.కె అమీర్ మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. జమాల్ పల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అమీర్ పార్ధివదేహాన్ని సందర్శిం చి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబాన్ని ఓదార్చారు, అమీర్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని భరోసానిచ్చారు. అమీర్ నిబద్ధతగల కార్యకర్తని క్రమశిక్షణ కలిగి పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశాడని ఆయన కొనియాడారు. అదేవిధంగా భాగ్యనగర్ తండాకు చెందిన పార్టీ సీనియర్ నాయకుడు గుగులోతు మాంగో ఇదే రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నాడని తెలుసుకొని ఫోన్లో ఆయన కుటుంబ సభ్యుల్ని పరామర్శించి ఆరోగ్య వివరాలు తెలుసుకోని భరోసా కల్పించారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి దండిసురేష్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎర్రబాబు, కె.సారయ్య, ఏపూరి లతా దేవి, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, రావి శివరామకృష్ణ, సిపిఐ నాయకులు బంధం నాగయ్య, ఉంగరాల సుధాకర్, పాపినేని సత్యనారాయణ, పుచ్చకాయల శ్రీనివాసరావు, బట్టు సంగయ్య, దల్ సింగ్, పుచ్చకా యలపల్లి శాఖ కార్యదర్శి అమరు, సహాయ కార్యదర్శి రెడ్డిబోయిన రవి, తదితరులు సిపిఐ కార్యకర్తలు సానుభూతిపరులు భౌతికాయాన్ని సందర్శించి సంతాపం తెలిపారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT SATYANARAYANA PRINTERS, H.NO.4-6-144, TILAK ROAD, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA, STATE. PUBLISHED AT H.NO. 10-3-488, OPP: RTC WORK SHOP, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA STATE,
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com